# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 19-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:187 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## శశికళ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళకు సంబంధించిన బినామీ ఆస్తులు, మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. రూ. 200 కోట్ల భారీ బ్యాంకు మోసం ఆరోపణలకు సంబంధించి చెన్నై, హైదరాబాద్ నగరాల్లో ఈడీ అధికారులు గురువారం మెరుపుదాడులు నిర్వహించారు.






### ఓట్ల దొంగలకు
## సీఈసీ రక్షణ

- బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్
- 'ఓట్ల దొంగతనం' ఆరోపణలు
- ఢిల్లీలో ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన ప్రతిపక్ష నేత
- కర్ణాటకలోని అలంద్‌లో 6 వేలకు పైగా ఓట్ల తొలగింపు యత్నం
- ఇది ఆరంభం మాత్రమే, త్వరలో 'హైడ్రోజన్ బాంబ్' పేలుస్తానని వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

దేశంలో వ్యవస్థీకృతంగా 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని, ఈ కుట్రకు పాల్పడుతున్న వారిని సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కాపాడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో కాసేపటి క్రితం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఎలా తొలగిస్తున్నారో ఆధారాలతో వివరించారు.కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో జరిగిన ఘటనను ఆయన ఉదాహరణగా చూపించారు. అక్కడ ఏకంగా 6,018 ఓట్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నం జరిగిందని రాహుల్ ఆరోపించారు.

### శాంతి స్థాపన ప్రయత్నాలకు
# భారత్ మద్దతు

- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మోదీ
- నేపాల్ జాతీయ దినోత్సవం సందర్భంగా ముందుగానే శుభాకాంక్షలు
- సంభాషణ ఆత్మీయంగా జరిగిందని 'ఎక్స్' వేదికగా వెల్లడి
- నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు.ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్



## కేరళను వణికిస్తున్న 'మెదడును తినే అమీబా'

- కేరళలో 'మెదడు తినే అమీబా' ఇన్ఫెక్షన్‌తో తీవ్ర ఆందోళన
- ఈ ఏడాది 61 కేసులు నమోదు, ఇప్పటికే 19 మంది మృతి
- నిల్వ ఉన్న మంచినీటిలో స్నానం చేయడం వల్లే ప్రధాన ముప్పు

సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

'మెదడును తినే అమీబా'గా పిలిచే ఒక ప్రాణాంతక ఇన్ఫెక్షన్ ఇప్పుడు కేరళ రాష్ట్రాన్ని వణికిస్తోంది. ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పామ్) అనే ఈ మెదడు వ్యాధి కారణంగా ఈ ఏడాదిలో ఇప్పటివరకు 61 కేసులు నమోదు కాగా, 19 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొద్ది వారాలుగా మరణాల సంఖ్య పెరగడంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ హై అలర్ట్ ప్రకటించింది.



## ఆరోగ్యశ్రీ సేవలపై భిన్న వాదనలు

- సేవలు కొనసాగుతున్నాయన్న ప్రభుత్వం
- 87 శాతం ఆస్పత్రుల్లో సేవలు కొనసాగుతున్నాయన్న ప్రభుత్వం
- సేవలు పూర్తిగా నిలిపివేశామన్న ప్రైవేటు ఆస్పత్రుల సంఘం

హైదరాబాద్,సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవల లభ్యతపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. చాలా వరకు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయని ప్రభుత్వం చెబుతుండగా, సేవలను పూర్తిగా నిలిపివేసి సమ్మె చేస్తున్నామని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలతో రోగుల్లో గందరగోళం నెలకొంది.బుధవారం వైద్య ఆరోగ్యశాఖ విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 87 శాతం అనుబంధ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి.

### వైష్ణో దేవి యాత్ర
## పునఃప్రారంభం

- గురువారం ఉదయం నుంచి భక్తులకు అధికారుల అనుమతి
- హెలికాప్టర్ సేవలు కూడా తిరిగి మొదలు
- తొలిరోజే 3,500 మందికి పైగా భక్తుల దర్శనం
- నవరాత్రుల నేపథ్యంలో భారీగా తరలివస్తారని అంచనా



సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

వరుస అంతరాయాల అనంతరం శ్రీ మాతా వైష్ణో దేవి యాత్ర ఈ రోజు తిరిగి ప్రారంభమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా బుధవారం నిలిపివేసిన యాత్రను, వాతావరణం మెరుగుపడటంతో అధికారులు పునరుద్ధరించారు. దీంతో భక్తులు, స్థానిక వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.గురువారం ఉదయం 6 గంటల నుంచే యాత్రకు భక్తులను అనుమతించారు. బేస్ క్యాంప్ నుంచి ఆలయం వరకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్లు శ్రీ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్ర మండలి (%యావీఎణూదీ%) అధికారులు తెలిపారు. పొగమంచు కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయిన హెలికాప్టర్ సేవలను కూడా తిరిగి ప్రారంభించారు.తొలిరోజే 3,500 మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని, ఉదయం నుంచి భక్తుల రాక నిరంతరాయంగా కొనసాగుతోందని వారు వెల్లడించారు.గతంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ యాత్రకు పలుమార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. ఆగస్టు 26న యాత్రను నిలిపివేసిన రోజే, మార్గమధ్యంలో కొండచరియలు విరిగిపడి 34 మంది యాత్రికులు మరణించిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఆ తర్వాత 22 రోజుల విరామం అనంతరం నిన్న యాత్రను పునరుద్ధరించినా, వాతావరణం మళ్లీ క్షీణించడంతో వెంటనే నిలిపివేయాల్సి వచ్చింది.ఈ నెల 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని ఆలయ మండలి అంచనా వేస్తోంది.




## ఈసీఐఎల్‌లో ఉద్యోగాలు..

హైదరాబాద్,సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

హైదరాబాద్లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐఎల్) పలు పోస్టుల భర్తీకి తాజాగా నియామక ప్రకటన విడుదల చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన టెక్నికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. కనీసం 60 శాతం మార్కులతో బి.టెక్, బీఈ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వచ్చే నెల 10 నుంచి ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు ఈసీఐఎల్ అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని పేర్కొంది.

### పేదలకు ఇళ్లు కట్టడంలో
## బీఆర్ఎస్ విఫలం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చూపాలని బీఆర్ఎస్‌కు సవాల్

- ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి..
- కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హితవు
- కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లకే పరిమితమయ్యారని విమర్శ



హైదరాబాద్,సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముందు తన ఇంటిని, పార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికిన ఆయన, రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపించాలని సవాల్ విసిరారు. "నీకు విజన్ ఉందా? మీ నాన్నకు ఉందా? అన్నది తెలుసుకో. మూడున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల నాటికి నువ్వు అమెరికాలో ఉంటావో, ఇండియాలో ఉంటావో కూడా ప్రజలకు సందేహంగా ఉంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## స్త్రీ శక్తి పథకం సక్సెస్

- ఉమ్మడి కృష్ణాలో నెల రోజుల్లో 78 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం
- ప్రభుత్వం భరించిన రాయితీ విలువ రూ. 23 కోట్లకు పైనే
- ఆర్టీసీ బస్సుల్లో 80 శాతానికి చేరిన మహిళా ప్రయాణికులు

అమరావతి,సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం తొలి నెలలోనే అద్భుతమైన స్పందన అందుకుంది. అయితే, ఈ పథకం విజయవంతం కావడం ఒక కొత్త చర్చకు దారి తీస్తోంది. బస్సుల్లో మహిళల సంఖ్య భారీగా పెరిగిపోవడంతో, పురుషులకు కూడా సీట్లు రిజర్వ్ చేయాలనే డిమాండ్ ఇప్పుడు తెరపైకి వచ్చింది.

- పేదల ఇళ్ల పట్టాల రద్దు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- రిజిస్ట్రేషన్ చేసిన స్థలాలను వెనక్కి తీసుకునే అధికారం ఎవరిచ్చారని సూటి ప్రశ్న
- తమ హయాంలో 31 లక్షల పట్టాలిస్తే, ఇప్పుడు వాటిని లాక్కుంటున్నారని ఆరోపణ
- మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని నిలదీత

### ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసనలకు
# సిద్ధం కావాలి

సెప్టెంబర్18,(నిజం చెప్తుతాం)

ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, గతంలో తాము పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను నాశనం చేయడానికే చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది పేదలకు ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి ఉన్నవాటిని లాక్కునే 'రద్దుల ప్రభుత్వం'%% అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు.గురువారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు?



# కుక్క కాటుతో రేబిస్ ముప్పు





## -పశువైద్యాధికారి డాక్టర్ చందారెడ్డి

రాజపేట,సెప్టెంబర్ 18(నిజంచెపుతాం) రేబిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులతో ప్రపంచ రేబిస్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించి సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ. రేబిస్ వ్యాధి వలన ప్రతి సంవత్సరం 30 వేల మంది ప్రజలు చనిపోతున్నారని ,వ్యాధి లక్షణాలు,వ్యాక్సినేషన్ షెడ్యూల్ , జంతుసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సుమారు 300 మంది విద్యార్థులు మరియు పశువైద్య సిబ్బందిసిద్దులు, శ్రీకాంత్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసును చేదించిన పోలీసులు.




తుర్కపల్లి, సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) : ఇద్దరు పిల్లల మిస్సింగ్ కేసును పోలీసులు చేదించిన సంఘటన తుర్కపల్లి మండలంలో జరిగింది. ఎస్సై తక్యుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామ పరిధిలోని చోక్లా తండాలో బస్వాపూర్ ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కూలీల పిల్లలు అబ్దుల్, ప్రీతి కుమారి తండాలో ఆడుకుంటూ గురువారం ఉదయం సమయంలో కనిపించకుండా పోయారని అన్నారు. అకస్మాత్తుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కేసు నమోదు చేసుకుని చిన్నారుల కోసం గాలింపు చర్యలను ప్రారంభించినట్లు తెలిపారు. యాదగిరిగుట్ట ఏసిపి పి. శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ ఎం .శంకర్ గౌడ్ సూచనలు మేరకు పోలీసు సిబ్బందితో చొక్లా తండాకు చేరుకొని తప్పిపోయిన పిల్లల ఫోటోలు సేకరించి, గాలింపు చర్యలు చేపట్టినట్లు మధ్యాహ్నం ఇద్దరి పిల్లలను భువనగిరి మండలం వనపర్తి గ్రామంలో గుర్తించామని ఏసీపీ శ్రీనివాస నాయుడు సమక్షంలో వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించినట్లు తెలిపారు. పిల్లలు సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చడంతో మిస్సింగ్ కేస్ కథ సుఖాంతంగా ముగిసింది. సమాచార అందుకున్న క్షణాల్లోనే రంగంలోకి దిగి పిల్లల ఆచూకీ కనిపెట్టిన ఎస్సై, సిబ్బందిని పలువురు అభినందించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



రాజపేట,సెప్టెంబర్18(నిజంచెపుతాం) రాజపేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గురువారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.గాంధీ చౌరస్తా వద్ద చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు.సందర్భంగా సీనియర్ నాయకులు దాచపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులు అయినా మలేరియా, డెంగ్యూ వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు శంకర్, మండల ప్రధాన కార్యదర్శి మెందు భగవాన్ రెడ్డి,బూర్గు శేఖర్ రెడ్డి,చల్మలపల్లి లక్ష్మణ్ ,చీగుల్లా బీరయ్య, సోమసాని చెంద్రమోహన్,బూర్గు వెంకట్,దిడ్డి నరసింహులు,ఎక్కల దేవి శ్రీహరి,బొంగోని నర్సిములు, బండి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం



చౌటుప్పల్,సెప్టెంబర్18 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్)ఆధ్వర్యంలో ఆర్డీవోకు వారిసమస్యలపై గురువారం చౌటుప్పల్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ,మండల కార్యదర్శి కొండే శ్రీశైలం గారలు మాట్లాడుతూ.. గొర్రెల నట్టల నివారణ మందులు గత రెండున్నర సంవత్సరాలుగా ఇవ్వడం లేదు.దీంతో జీవాల పెంపకం దారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారన్నారు.ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన నట్టల మందులు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇవ్వకపోవడంతో జీవల పెంపకం దారులు ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించి,వేలాది రూపాయలతొ మందులను కొలుగోలు చేస్తూ తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలని కోరారు.అదేవిధంగా ఖాళీగాఉన్న వెటర్నరీ డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి,చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో పశు సమర్థక శాఖ ఏడి కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు.గొర్రెలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్ల మేకల పెంపకం దానికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు జెనిగల యాదయ్య,ఐలయ్య,మండల సహాయ కార్యదర్శి గజ్జి పాండు, అరిగే బీరప్ప,జంగయ్య, వెంకటేష్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



ఆలేరు సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడిగా ఎలగల ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా ఎలగల వెంకటేష్ ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఆలేరు కనకదుర్గమ్మ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ అభివృద్ధి కోసం కొత్తగా ఎన్నికైన నాయకులు కృషి చేయాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గ కమిటీ సభ్యులు మంగ నర్సింహులు,నీలం వెంకటస్వామి,బేతి రాములు,తునికి దశరథ,అలాగే సంఘ పెద్దలు పంతం కృష్ణ,ఎలగల మహేందర్,పట్టణ సహా కోశాధికారి ఏలుగల కృష్ణ మూర్తి,ఉపాధ్యక్షులు ఎలగల శివుడు తదితరులు హాజరై నూతన నాయకులకు అభినందనలు తెలిపారు.

# ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది -వై.ఎల్





ఆలేరు సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని,పేదలకు దేవాలయాలుగా ఉండాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు నేడు సమస్యల నిలయాలుగా మారాయని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్ విమర్శించారు.పి.వై.ఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో సర్వే నిర్వహించి ధర్నా చేపట్టారు.నర్సులు తక్కువగా ఉండడం,24 గంటలు ఒకే డాక్టర్ అందుబాటులో ఉండటం,ఎక్స్రే ఆపరేటర్లు లేకపోవడం,టెస్టుల రిపోర్టుల కోసం రోగులు భువనగిరి వెళ్లాల్సి రావడం,పరిశుభ్రత లోపించడం వల్ల దోమల బెడద పెరగడం,కాంట్రాక్ట్ కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు ఎదుర్కోవడం,రోగులకు ఇస్తున్న భోజనం నాణ్యత లేకపోవడం వంటి సమస్యలను నేతలు ప్రస్తావించారు.ఎన్నికల ముందు ఆలేరును 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆ వాగ్దానం అమలు కాలేదని వారు విమర్శించారు.ఖాళీ పోస్టులను భర్తీ చేసి,పెండింగ్ జీతాలు విడుదల చేసి,ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచి,వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు,కలెక్టరేట్ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్,ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్ధులు,శిఖిలం వెంకటేష్,సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ,వడ్లకొండ నాగరాజు,కోశాధికారి పగడాల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో లింగోజిగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



చౌటుప్పల్,సెప్టెంబర్18(నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ 3వ,వార్డు లింగోజిగూడెం28,29వ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా సేవా పక్షం-2025 గాను స్వచ్ఛభారత్,ఆత్మనిర్భర భారత్,వికసిత్ భారత్,రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పలు సేవా కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగొని శంకరయ్య,పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్,బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి,కడారి ఐలయ్య,పర్నే అంజిరెడ్డి,ఉదరి రంగయ్య,పర్నే శేఖర్ రెడ్డి,ఎర్రగోని మల్లేశం,బోసి కృష్ణ,పిల్ల శ్రీధర్,బాతరాజు గణేష్,శివశంకర్,బొడ్డు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్.



తుర్కపల్లి, సెప్టెంబర్ 18(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి శక్తి కేంద్రం ఇన్చార్జ్ ఆకుల సైదులు, శక్తి కేంద్రం ప్రబారి శత్రు నాయక్, మండల సేవా పక్షం కన్వీనర్ మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, యాట పెంటయ్య, కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల రమేష్, చాంద్ పాషా, పాముల రామచంద్రం, డొంకెన రాజు గౌడ్, గుండెబోయిన మల్లేశం, పెండెం నరసింహులు ,ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, మోత్కుపల్లి బిక్షపతి, మేకల పాండు యాదవ్, కందుకూరి వేణు, రాగుల శేఖర్, బత్తుల అనిల్ కుమార్, ఆకుల భాస్కర్, రేఖల బాలరాజు, బోగీకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దండు మల్కాపూర్ బస్టాండ్ ఆవరణలో నిర్వహించే దేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాల విడుదల

## - రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





చౌటుప్పల్,సెప్టెంబర్18 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపురం గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహించే దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్రాలను గురువారం దేవాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈనెల 22 నుంచి దేవి శరన్నవరోత్రోత్సవాలు ప్రారంభమై అక్టోబర్2వరకు కొనసాగుతాయన్నారు.అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.వైభవంగా జరిగే అమ్మవారి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై,అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పెద్ది శ్రీధర్ శర్మ,కరపత్రాల దాతలు బుర్ర శివ కుమార్ గౌడ్,పక్కిరు ప్రభాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,భారత సురేందర్ రెడ్డి,ఏర్పుల ప్రసాద్,పక్కిరు వంశీదర్ రెడ్డి,దౌడి లింగస్వామి,సోమ రాఘవేందర్ రెడ్డి,ఎల్లంకి శివ,చందుపట్ల సాయి నేత,మండోలోజ్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఇంజ నరేష్



రాజపేట, సెప్టెంబర్18( నిజంచెపుతాం) మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన చేర్యాల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను గురువారం ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్, యువజన కాంగ్రెస్ నేత ఇంజ నరేష్ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాకల్ల శ్రీకాంత్, కళ్లెం పాండు,ఇంజ శ్రీరాములు,స్టీవెన్, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు,దాస్, నరేష్,వినోద్,మల్లయ్య, సిద్దులు, నవిన్, రామకృష్ణ, బాబు, స్వామి,కర్ణకర్,సాయి, శ్రీకాంత్,బాబూరావు, నరేష్, జేయంత్, కాకల్ల సుధాకర్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ లో 4 వ విడత సీట్ల భర్తీ కై ధరఖాస్తుల ఆహ్వానము

**- కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ.**







డిండి సెప్టెంబర్ 18 నిజంచెపుతాం : డిండి మండల కేంద్రం నందు గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ యందు 4 వ విడత సీట్ల భర్తీ కొరకు వాక్ ఇన్ అడ్మిషన్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో కోరారు. వివిధకోర్సులలో సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉ త్తీర్ణులయినా మరియు 14 సంవత్సరాలు పైబడినవారు అడ్మిషన్ల చేసుకోవాలని అడ్మిషన్ల కొరకు. ఆన్లైన్ వెబ్సైట్ %ఫ్ట్రజూ%// ఐటిఐ. తెలంగాణ. జి ఓ వి. ఇన్. నందు రిజిస్ట్రేషన్ దరఖాస్తు తేదీ 30 09.2025 ఉదయం 11 గంటల లోపు ధరఖాస్తు చేసుకోవాలని డిండి పారిశ్రామిక సంస్థ కళాశాల ప్రిన్సిపాల్ వీరబల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు వివిధ పేజులలో దరఖాస్తు చేసి సీటు రానివారు రిజిస్ట్రేషన్ ఫారం తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో 15.09.2025 నుండి 30.09.2025 తేదీన ఉదయం 11 గంటల వరకు "వాక్ ఇన్ అడ్మిషన్ " కౌన్సిలింగ్ కు హాజరుకావాలని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియ మొత్తం మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను సారము నిర్వహించబడును అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# అక్రమంగా ఇసుకను డంపు చేస్తున్న వ్యక్తి పై కేసు

**- అక్రమంగా ఇసుకను డంపు చేసిన తరలించిన కఠిన చర్యలు ఎస్ఐ జగన్**

సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్18 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం మునుగోడు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తీసుకొని వచ్చి పుట్టపాక గ్రామ శివారు సాయిగాని బావి,సమీపంలో ఇసుకను డంపు చేసి లారీల ద్వారా తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు నారాయణపురం పోలీస్ వారు వెళ్లి ఇసుక డబ్బును సీజ్ చేశారు.ఈ ఇసుక డంపును పుట్టపాక గ్రామానికి చెందిన ఈదుల రాకేష్,తండ్రి యాదయ్య,డంపు చేస్తున్నారని దర్యాప్తులో తెలియగానే వెంటనే నారాయణపురం ఎస్సై జగన్ అతనిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించిన డంప్ చేసిన వారిపై కఠినమైన చర్య తీసుకుంటామని ఎస్సై జగన్ హెచ్చరించినారు.



# ఏకగ్రీవంగా ఎన్నికైన ఆలేరు టీఎస్జీఆర్ఈఏ యూనియన్ ప్రతినిధులు



ఆలేరు సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు యూనిట్ టీఎస్జీఆర్ఈఏ 2025%-%2028 ఎన్నికలు ఆలేరు యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ ఎన్నికల్లో అన్ని పదవులు ఏకగ్రీవంగా నిండడం విశేషం.ఈ సందర్భంగా సిహెచ్.మల్లయ్య అధ్యక్షుడిగా,పి.రాములు కార్యదర్శిగా,వి.మల్లేశం ఫైనాన్స్ సెక్రటరీగా,బి.దామోదర్ అసోసియేట్ ప్రెసిడెంట్గా,సి.వి.రామలింగస్వామి వైస్ ప్రెసిడెంట్గా,ఎం.జనమ్మ వైస్ ప్రెసిడెంట్ గా,ఎం. జనమ్మ జాయింట్ సెక్రటరీగా,ఎస్.బాలకృష్ణన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా,ఎ.యాదగిరి పబ్లిసిటీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు.అలాగే,వి.మధుసుదన్ రెడ్డి,వి.ఉపేందర్ రెడ్డి జిల్లా కౌన్సిలర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి పర్యవేక్షణలో శాంతియుతంగా,సాఫల్యంగా పూర్తి చేశారు.ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన యూనియన్ ప్రతినిధులను సహచర సభ్యులు అభినందించారు.

# సీఎం సహాయనిది చెక్కులను అందించిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 18(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ ఎంపీ గారి స్వగృహంలో గురువారం రోజున జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ గారి చేతుల మీదుగా సీఎం సహాయ నిది నుండి మంజూరు అయినా చెక్కులు బాధిత సభ్యులకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ అందించారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:24000/- కడల బీరవ్వ నిజాంపేట్,50000/- నీరుడి సంగయ్య లింగాపూర్, 60000/- కుమ్మరి రాము నిజాంపేట్,42000/- జమ్మికుంట సుశీల నాగదర్,21000/- మహమ్మద్ యూసఫ్ నాగదర్,
36000/- సాయిలు దుద్యాల నాగదర్,
46000/- గైని సుశీల నాగదర్,
60000/- చీకోటి బాలసాయిలు మహదేవ్ పల్లి,
16000/- మలిపెద్ది రాములు మాసన్ పల్లి,
46000/- గరేబోయిన సాయిబాబ మాసన్ పల్లి, 23000/- మూడ్ రామ్ దాస్ బలకంచెల్క తాండ,
33000/- బైండ్ల నర్సింలు బోరంచ,
29000/- తమ్మలి శివరాములు బోరంచ, 40000/- పెద్దదొడ్డి జైపాల్ అల్లాపూర్,
18000/- నాయకుని లక్ష్మీ ముబారక్ పూర్, 41500/- ఆయేషా పర్వీన్ నారాయణఖేడ్,60000/- మహమ్మద్ ముల్తానీ నారాయణఖేడ్, 20000/- కౌలాస్కర్ ప్రవీణ్ కుమార్ కొట్చిర,20000/- కౌలాస్కర్ బాలాజీ కొట్చిర,
వారితో పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నారాయణఖేడ్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, మనూర్ మండలం అధ్యక్షులు సుభాష్ పటేల్, నిజం పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పండరినాథ్, మాజీ సర్పంచ్ బోరంచ నారాయణ, మాజీ సర్పంచ్ రేవన్నప్ప, మైనారిటీ నాయకులు రషీద్, మచ్చేందర్, దేవిదాస్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో లీగల్ క్లినిక్ ఏర్పాటు

**-హాజరైన లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్**



వలిగొండ సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లోతుకుంట నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం స్పెషల్ ఆఫీసర్ టీ దుర్గ సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు. విద్యార్థులు దసరా సెలవుల సందర్భంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగయిత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 18(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ వద్ద అనంతం సోదరుల నారాయణి షాపింగ్ యాజమాన్యం నారాయణఖేడ్ పట్టణంలో రెండవ బ్రాంచ్ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నూతన నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి పాల్గొని మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరయస్వామి, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పటేల్, రహీమ్, గౌష్ చిస్తి, కొండల్ రెడ్డి,బక్షి రామ్, సంగన్న, దత్తు రెడ్డి మరియు నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి





చౌటుప్పల్,సెప్టెంబర్18 (నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గురువారం మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి 18,వ వార్డులో పైలాన్ పార్క్ ను సందర్శించారు. పార్కులో కలియ తిరుగుత యోగ పరికరాలు పరిశీలించారు.ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా మొక్కలు పెంచాలని కమిషనర్ వర్కర్లకి ఆదేశించారు.పిచ్చి మొక్కలు తొలగించి,పార్క్ పరిశుభ్రతతో ఉంచాలని అన్నారు. 19,వ వార్డులో ఊర చెరువు కట్టపై పూల మొక్కలు నాటటం కోసంమొక్కలు నాటే పనులు పర్యవేక్షించారు.చెరువు చుట్టూరా పచ్చని చెట్లు పెంచాలని అన్నారు. 13,వ వార్డు వెంకటరమణ కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు ఆ కాలనీ పరిశీలించి,డ్రైనేజీ మరియు రోడ్డు మరమ్మతులు చేపట్టుటకై సంబంధించిన అధికారులతో మాట్లాడారు. కాలనీ పరిశుభ్రత గురించి శానిటేషన్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడారు.కాలనీ వాసులతో వార్డు సమస్యల పై వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కుమార్,రాఘవ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,ఈఈ రేణు కుమార్,కాలనీ ప్రజలు స్వామి,నందగిరి పరమేశ్, మహేష్,షేక్ జానిమియ పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో జాతీయ కార్యశాల గోడపత్రిక ను ఆవిష్కరించిన ఆచార్య పి.బాలభాస్కర్







– ( కళాశాల విద్యసంయుక్త సంచాలకులు )

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారం చేతుల మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ ప్రాంగణంలో మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ జరుగనుంది ఎన్ఎస్ఎస్, యన్ సి సి అధికారులకు, ఎకో క్లబ్ సమన్వయ కర్తలకు, అధ్యాపకులకు ఒక రోజు జాతీయ కార్యశాల జరుగనుంది. తెలంగాణా ఉన్నత విద్యా మండలి చైర్మన్ జి.బాలకృష్ణారెడ్డి , వైస్ చైర్మన్ ఇ.పురుషోత్తం రెడ్డి, కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య పి.బాలభాస్కర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎ జానయ్య తెలంగాణా మహిళా కమీషన్ చైర్మన్ నేరెళ్ళ శారద ఆర్య వైశ్య కమీషన్ చైర్మన్ కల్వ సుజాత డా.కె.రజనీప్రియ రాష్ట్రపతి నిలయం బొల్లారం నిర్వాహకులు, కె.రజనీప్రియ డా.జి.రమేష్ నిర్దేశకులు, ఎస్ సి ఇ ఆర్ టి, ఎంసిఆర్ హెచ్చార్డి , ఎన్ఐఆర్డి, టిస్ తదితర ప్రముఖ సంస్థల నుండి ముఖ్య అతిథులు హాజరవనున్నారని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, కార్యశాల సంచాలకులు ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, నిర్వాహక కమిటీ కార్యదర్శి వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# తెలంగాణ యూనివర్సిటీలో బతుకమ్మ ఉత్సవాలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం):- ప్రకృతిసౌందర్యాన్ని,స్త్రీలఐక్యతనుపెంచే పండుగేబతుకమ్మ.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు.తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఉమెన్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ భ్రమరాంబిక ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభమైనాయి.ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్.టి.యాదగిరిరావు ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి అతిథిగా హాజరై బతుకమ్మలకు పసుపు కుంకుమ సమర్పించినారు.అనంతరం వైస్ ఛాన్సలర్ టి యాదగిరిరావు బతుకమ్మ సంబరాలకు హాజరైన విశ్వవిద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన పండుగని,ఇది ప్రకృతి సౌందర్యాన్ని, స్త్రీల ఐక్యతను, ప్రకృతి వనరుల సంరక్షణనుసూచిస్తుందన్నారు.రంగు రంగుల పూలతో గౌరమ్మను పేర్చి, తొమ్మిది రోజుల పాటు ఆటపాటలతో జరుపుకొని చివరిరోజు పూలను నీటిలో వదులుతారన్నారు. ఈ పండుగ స్త్రీల స్ఫూర్తికి, తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించడం,ప్రకృతి వనరులను కాపాడటం వంటి వాటికి ప్రాముఖ్యత ఇస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.ఆరతి,డీన్ ప్రొఫెసర్ కే లావణ్య,ప్రొఫెసర్ శాంతాబాయి,ప్రొఫెసర్ వాణి, ప్రొఫెసర్ ప్రసన్న శీలా,ప్రొఫెసర్ రాజేశ్వరి,జ్యోతి,ఉమారాణి తదితర సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఎలిఫెంట్ సర్కిల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎలిఫెంట్ సర్కిల్ కూడలి వద్ద మహనీయుల విగ్రహాల ముందు కూడలిని అత్యాధునిక హంగులతో కోటి పదమూడు లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులకు గార్డెనింగ్, ఫుట్ పాత్, వివిధ అకృతిల విషయమై పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీ ఈ రూపా, ఏ ఈ శ్రవంతి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ సదస్సు దరఖాస్తులు పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ



అడవిదేవులపల్లి: సెప్టెంబర్ 18(నిజం న్యూస్)మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించి,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులు అవకతవకలు లేకుండా చూసుకోవాలని అన్నారు. అంతేగాక రెవెన్యూ సదస్సులో పెట్టిన దరఖాస్తులను 20 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు మండలానికి నలుగురు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను మరియు సర్వేయర్లను కేటాయించినారు పట్టాదారు పాసుపుస్తకాల కోసం రెవిన్యూ సదస్సులు పెట్టనివారు ఆన్లైన్ చేసి డబ్బులు వృధా చేసుకోవద్దని,తహసిల్దార్ కార్యాలయంలో అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాగ్య నాయక్ నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్ సర్వేయర్లు లక్ష్మణ్, బాలు మరియు సీనియర్ అసిస్టెంట్ సాయి, పాపయ్య, స్వామి, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్సీ బస్తి, ఓల్డ్ మల్లాపూర్, ఎస్వీ నగర్ కాలనీల్లో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి ఈ రూపా ఏ ఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో

# కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలి

**- పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం**

**- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పై అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలి**

**- దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్**








**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)**

గురువారం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.నేటికీ 12 విడతలలో దాదాపు రూ.60,62,79,058 విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, తో పాటు ఎల్. ఓ.సి లను 10,073 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు.గత ప్రభుత్వం లో కేవలం పేపర్ల పై పనులు చూపించేరే తప్ప నిధులు ఎక్కడ మంజూరు చేయాలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం 22 నెలల పాలనలో వనపర్తి నియోజకవర్గానికి సుమారు 33860 మంది రైతులకు దాదాపు రూ.253 కోట్లు రుణ మాఫీ చేశామనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు విద్యారంగఅభివృద్ధి కోసం రూ.50కోట్లు,రూ.60 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించుకుంటున్నామని వివరించారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన, స్థానిక ఎన్నికలలో మళ్ళీ ప్రజలముందుకు వస్తున్నా బీ ఆర్ ఎస్ ను నమ్మవద్దని, వారిని గెలిపిస్తే కాళ్లకు అడ్డుకర్రలు పెడతారని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం,వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో బీ. ఆర్.ఎస్ పార్టీ గత తొమ్మిదిన్నర పాలన,22 నెలల కాంగ్రెస్ పాలన పై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పటిన గ్రూప్ వన్ నియామకాలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేసేలా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షులు శ్రీలత,,మాజీ జిల్లా అధ్యక్షులు పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పెద్దమందడి, ఖిల్లా గణపురం, పెబ్బేరు, శ్రీరంగాపురం, రేవల్లి, గోపాల్ పేట, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి భారీగా నిధులు

**- సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో రూ.11.13 కోట్ల నిధులు మంజూరు**

**- సీఎంకు ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)నల్ల పొచమ్మ దేవాలయం రోడ్డు శాంతి నగర్ లో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు.సత్యనగర్‌లో ఎల్ %ు% టీ కల్వర్ట్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు హిందూ స్మశాన వాటిక నుండి భరత్ నగర్, మాల బస్తీ వరకు 1200 మి.మీ. డయా పైప్ లైన్ వేసేందుకు రూ.కోటి 25 లక్షలు ఓల్డ్ ఉప్పల్‌లో సీవరేజ్ డ్రెయిన్‌ల రీమోడలింగ్ కోసం రూ.90 లక్షలు పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్, వెంకటేశ్వర కాలనీ, రాఘవేంద్ర కాలనీలలో సీవరేజ్ డ్రెయిన్‌ల వేసేందుకు రూ. 40 లక్షలు పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్ లోని లక్ష్మారెడ్డి కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్‌ను వేసేందుకు రూ.64 లక్షలు.సంతోషిమాత ఆలయం నుండి కావేరి నగర్ కల్వర్ట్ వరకు దెబ్బతిన్న సీసీ రోడ్డు వేసేందుకు రూ.కోటి 60 లక్షలు. కృష్ణా కెమికల్స్ నుండి ఇరిగేషన్ నాలా లక్ష్మీనారాయణ కాలనీ, శ్రీరామనగరపురం వరకు సీసీ రోడ్ నిర్మాణం, నీటి నిల్వ సమస్య తొలగింపు కు రూ. 60 లక్షలు ఉప్పల్ పాత గ్రామంలో దెబ్బతిన్న సీసీ రోడ్ వేసేందుకు రూ.కోటి 15 లక్షలు వరంగల్ హైవేకు కనెక్ట్ అయ్యే ఇంటర్నల్ రోడ్లలో యాక్సెస్ రోడ్లు వేసేందుకు రూ.79 లక్షలు.వీటీ కమాన్ నుండి స్వరూప్ నగర్ వరకు పైప్‌లైన్ ట్రెంచ్ పునరుద్ధరణకు రూ. 42 లక్షలు.భరత్ నగర్, శ్రీరామ కాలనీ, కావేరి నగర్ లలో సీసీ రోడ్లు వేసి నీటి నిల్వ తొలగింపుకు రూ.కోటి 20 లక్షలు సూర్య నగర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు వేసేందుకు రూ.48 లక్షలు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 18 ( నిజం చెబుతాం )సుభాష్ చంద్ర బోస్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ నగర్ పార్క్ లో జరిగిన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్, కాలని అధ్యక్షుడు ఇంద్ర పాల్ , వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాష్పాల్ గౌడ్,వాసులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లే శేరిలింగంపల్లి డివిజన్ లో ఎటువంటి ప్రమాదపు సంఘటనలు.. ముంపు జరగలేదని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. నిన్న కురిసిన వర్షానికి జలమయమైన ముంపు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పరిశీలించి యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిన పనులపై సమీక్షించారు. హైడ్రా, జిహెచ్ఎంసీ, జలమండలి, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితో ప్రధాన రహదారులపై నిలిచిన వరదపు నీటిని నాలాలోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. హుడా ట్రేడ్ సెంటర్ లో పలు అపార్ట్మెంట్ సెల్లార్ లన్ని వరదపు నీటితో మునిగిపోవడంతో తక్షణమే సంబంధిత అధికారులను పిలిపించి నీటిని తొలగించే చర్యలు చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరద నీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నిన్న కురిసిన అతి భారీ వర్షానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నీటి ప్రవాహం లేకుండా వాహనాదారులకు, పాదచెరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాలకు వరద నీరు ప్రవాహం వల్ల ఎటువంటి హాని జరగకుండా తగు ప్రణాళికలు చేపట్టినట్టు తెలిపారు.

## మద్యం స్కాంలో వాస్తవాలు బయటపెడతాం: కొల్లు రవీంద్ర

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరుపుతోందని, త్వరలోనే అన్ని వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.శాసనమండలిలో బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై జరిగిన చర్చలో వైసీపీ ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు. మద్యం విషయంలో గత ప్రభుత్వం అంతా మంచి చేసిందని వైసీపీ నేతలు చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

## ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు...



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవం 70 పాఠశాలల నుండి అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ ఆచార సంస్కృతిని ప్రతిబింబించేలా ఆనందంగా ఆడిపాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని వారికి ప్రత్యేక అభినందనలు తెలివారు. ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రాధాన్యతగా తెలంగాణ రాష్ట్రంలో జరుపుకోవడం మన ఆనవాయితీ అని ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకుంటారని అందరికీ అమ్మవారి కృప ఉండేలా కోరుకున్నట్లుగా సత్యవాణి తెలిపారు. విద్యార్థులతో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు ఏఆర్ పవన్ కుమార్, కార్యదర్శి పి త్రిమూర్తులు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, మిరియాల ప్రీతం, ట్రాస్మా అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ కే అనిల్ కుమార్, సీనియర్ కరస్పాండెంట్స్ లయన్ బి వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, ఎస్ ఎన్ రావు, విజయ్, సలీం, రోజి, ప్రదుమ్న, సురేష్, కమలేష్, రత్నకుమారి, శ్రీనివాస్ రావు, రవీందర్, శైలజ, జితేందర్, సుష్మిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.


# డ్రైనేజీ సమస్య వల్ల రోగాల బారిన పడనున్న ప్రజలు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి 106 నియోజకవర్గం ఆదర్శ్ నగర్ – బాపూనగర్లో 'మన బస్తీ బాట' 5వ రోజు కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ప్రాంతంలోని చిన్న చిన్న గల్లీలలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలు,– డ్రైనేజీ సమస్య: గత రాత్రి భారీ వర్షం కారణంగా డ్రైనేజీ నీరు రోడ్లపై పూర్తిగా పొంగుతుంది – స్కూల్ విద్యార్థుల కష్టం: పాఠశాలకు వెళ్లే పిల్లలు మురికి నీటిలో నడవడం చాలా బాధాకరం, విద్యుత్ సమస్య: వర్షం కారణంగా షార్ట్ సర్క్యూట్, ఇళ్లలో కరెంట్ సమస్యలు, అశుభ్రత: ... ప్రాంతం అంతటా చెత్త వ్యర్థాలు, దోమలు మరియు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు.మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ "నేను ఈ రోజు ఆదర్శ్ నగర్లో చూసిన సమస్యలు చాలా బాధాకరమైనవి. ప్రజలు ప్రాథమిక సదుపాయాలు లేకుండా ఎలా జీవిస్తున్నారో చూసి మనసు క్రుంగిపోతుంది. ఈ సమస్యలన్నింటినీ త్వరగా పరిష్కరించడానికి నేను నా పూర్తి మద్దతు ఇస్తాను. "ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేను నిరంతరం కృషి చేస్తూనే ఉంటాను. ఆదర్శ్ నగర్ ప్రజల అవసరాలను త్వరితగతిన పరిష్కరిస్తాను!" స్కూలు కెళ్ళే పిల్లలు అలా డ్రైనేజీ నీళ్లలో నుండి పోతుంటే నాకు చాలా బాధేస్తుంది, ప్రభుత్వం దీనిపై కొంచెం దృష్టి పెట్టి త్వరగా పనులు చేయాలని ప్రభుత్వాన్నికి మా యొక్క బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యుల విజ్ఞప్తి. ఈ కార్యక్రమం లో వెంకటరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గద్ద మహేష్, శ్రీశైలం యాదవ్, గద్దం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, మరోజు పవన్, వడ్డే శ్రీనివాస్, రాజు గౌడ్, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,అరవింద్, నర్సింహా, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం - ప్రాణదానం - మహాదానం





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – యువత మోదీ గారి స్ఫూర్తి తో దేశ అభివృద్ధి లో , అభ్యున్నతి లో భాగస్వామ్యం కావాలి....తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు. సంవత్సరంలో రెండు సార్లు రాక్తదానం చేయడం ఆరోగ్యానికి మేలు...ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దేశం కోసం , దేశ ప్రజలకోసం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వికసిత భారత్ లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి మన ప్రధాని మోదీ. మనం ఇచ్చే రక్తదానం వల్ల కొన్ని ప్రాణాలు కాపాడితే అదే మన ప్రధాని మోదీ కి ఇచ్చే గొప్ప గిఫ్ట్...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈరోజు తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం పిలుపుమేరకు మరియు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు , ఎమ్మెల్సీ అంజిరెడ్డి మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్, సేవా పక్షం కన్వీనర్స్, జిల్లా ప్రధాన కార్యదర్శి ,డివిజన్ అధ్యక్షులు,కంటెస్టెంట్ కార్పొరేటర్, మహిళా మోర్చా యువమోర్చా ,ఎస్టీ మోర్చా నాయకులు , వివిధ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ సేవాపక్షంలో భాగంగా పెద్దఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నియోజకవర్గ నాయకులను అభినందించారు,మోదీ గొప్ప నాయకులు మాత్రమే కాదు దేశ ప్రజలందరికీ ఒక మార్గదర్శి అని, దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు, తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు, ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న యువతను అభినందిస్తూ, యువత అన్ని రంగాల్లోనూ రాణించాలని, దేశానికి యువత వెన్నెముక లాంటి వారిని ,మోదీ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ,అభ్యున్నతిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు, ఈ ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి విషయం అని అన్నారు, రక్తదానం వల్ల మనం ఒక ప్రాణం కాపాడిన వాళ్ళమవుతాం అని అన్నారు, ఒక్క మనిషి మాత్రమే చేయగలిగిన సాయం రాక్తదానం అని , సంవత్సరం లో రెండు సార్లు రాక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు, నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచి విషయమని, మోదీ దేశం కోసం ,దేశ ప్రజల అభ్యున్నతి నిరంతరం కృషి చేస్తున్న గొప్ప యోధుడని, దేశ అభివృద్ధి కోసం ,ప్రజల కోసం జీఎస్టీ , మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్ ,ఆయుష్మాన్ భారత్, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ బిల్, ఈ శ్రమ్, కిసాన్ సమ్మాన్ నిధి, ఇలా ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, కరోనా వంటి కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచారన్నారు, ఆపరేషన్ సిందూర్ తో ఉ గ్రవాదుల ఆటకట్టిస్తూ ఆడబిడ్డలకు అండగా నిలిచారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక భారంతో సతమతమవుతున్న పేద , మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ తగ్గింపు చేసి ఎంతో మేలు చేసారన్నారు, ఈరోజు మనం ఇచ్చే రక్తదానం వలన కొన్ని ప్రాణాలు కాపాడితే అదే ఆయనకు మనం ఇచ్చే ఒక చిన్న గిఫ్ట్ అని అన్నారు, రక్తదానం మహాదానం ప్రాణదానమని,మనం చేయగలిగే గొప్ప దానం రక్తదానం మాత్రమేనని ,ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదాన చేయాలని కోరారు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మన హార్ట్ ఆరోగ్యానికి , రక్త ప్రసరణకు చాలా మంచిదని, ఒక యూనిట్ రక్తంతో మూడు ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు.

# భారత్ నిర్మాణ రంగం వేగంగా విస్తరణ

**- తెలంగాణ నిర్మాణ రంగం 12 శాతం వృద్ధి**
**- వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ ఇండియా 2025లో వక్తలు**
**- అక్టోబర్ 8 నుంచి 10వ తేదీ వరకు ముంబైలో వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ ఇండియా ఎక్స్పో**
**- ఈ ఎక్స్పోలో 15,000కు పైగా ఇండస్ట్రీ నిపుణులు, 50 పైగా గ్లోబల్ స్పీకర్లు, ఇన్నోవేషన్ ప్రదర్శనలు, 250 పైగా ఎగ్జిబిటర్లు హాజరు కానున్నారు..**



సోమాజిగూడ, సెప్టెంబర్ 18(నిజం చెప్తాం) : భారత్ నిర్మాణ రంగం వేగంగా విస్తరిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ నిర్మాణ రంగం 12 శాతం వృద్ధితో దూసుకుపోతుందన్నారు. హైదరాబాద్లోని హయత్ ప్లాస్ లో ప్రముఖ బీ2బీ ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఇన్ఫోర్మా మార్కెట్స్ ఇండియా ప్రత్యేక మీడియా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ ఈవెంట్లో 'వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ ఇండియా 2025' 11వ ఎడిషన్కు నాంది పలికారు. ఈ ప్రధాన ఎక్స్పో అక్టోబర్ 8 నుంచి 10వ తేదీ వరకు ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుంది. ఇందులో 250 పైగా ఎగ్జిబిటర్లు, 350 పైగా బ్రాండ్లు, 15,000 పైగా ఇండస్ట్రీ నిపుణులు నిర్మాణం, మౌలిక సదుపాయాల రంగాల నుంచి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఇన్ఫోర్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ హైదరాబాద్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగం ఈ రౌండ్టేబుల్కు సరైన వేదికగా నిలుస్తున్నాయన్నారు. పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు, నిపుణులు మార్కెట్ ధోరణులపై చర్చించనున్నారని తెలిపారు. జియోపాలిమర్ కాంక్రీటు వంటి సుస్థిర పరిష్కారాలను అన్వేషించనున్నారని చెప్పారు. ఇవి కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను 80 శాతం వరకు తగ్గించగలవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర ఏళ్లలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి ప్రాజెక్టులు అమలు చేస్తూ, పట్టణ జీవనాన్ని కొత్త రూపంలో తీర్చిదిద్దుతోంది. వేగవంతమైన అభివృద్ధి, పర్యావరణ హిత నిర్మాణ పద్ధతులు అనుసరణ కూడా పెరుగుతోంది. దీని ద్వారా వాతావరణ మార్పు, అర్బనైజేషన్, కాలుష్యం, పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలు వంటి సవాళ్లను ఎదుర్కొనే సుస్థిర పరిష్కారాలు లభిస్తున్నాయి. దీని ఫలితంగా దక్షిణ భారతదేశం ఆధునిక, దృఢమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో దేశానికి మార్గనిర్దేశకంగా నిలుస్తోంది. ఈ చర్చలో జిందాల్ పాంథర్ సిమెంట్ సీఈఓ రోహిత్ వోరా, కన్సల్టెంట్, ఆర్కిటెక్ట్ డాక్టర్ ఈఆర్.ఏఆర్ ఎస్పీ అంచూరి, సీఈఏఐ వైస్ ప్రెసిడెంట్ సోమనాథ్ ఘోష్, వావ్ మెటీరియల్ వ్యవస్థాపకురాలు, సీఈఓ నివేత ఆర్, బిర్లా ఎన్యూ ఇన్నోవేషన్ %ఆ% ఆర్%ఆ%డీ చీఫ్ ప్రణవ్ దేశాయ్, ఇన్ఫోర్మా మార్కెట్స్ సీనియర్ గ్రూప్ డైరెక్టర్ రజనీష్ ఖట్టర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



నేరడిగొండ సెప్టెంబర్ 18(నిజం చెపుతాం)నేరడిగొండ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో ఇచ్చోడ మండలంలోని గేర్జామ్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు పెద్ది రవి, కత్తుర్ మహేందర్, శ్రీగద్దె శ్రీకార్, రాకేష్, గుర్రం శివ, ఉమేష్ యువకులు అనిల్ జాదవ్ గారి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ యువకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న రోజుల్లో యువకులదే భవిష్యత్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, రవి, మనోహర్, గోవర్ధన్, గంగారాం, చంద్రమోహన్, సురేష్, శ్రీధర్, అనిల్, భోజన్న, దీపక్, శ్రీరాములు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.బి


# స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య



షాద్ నగర్ సెప్టెంబర్ 18( నిజం చెపుతాం )బీ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా రామేశ్వరంలో సేవా పక్వాడ కార్యక్రమం కో కొకన్వీనర్ పసుపుల ప్రశాంత్, షాద్నగర్ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ మరియు ఫరూక్నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య గారు స్వచ్ఛభారత్ కార్యక్రమం ఫరూక్నగర్ మండల ఇన్చార్జ్ కందూరి మనోహర్ రెడ్డి రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. రామేశ్వరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దర్శనం చేసుకొని దేవాలయం ప్రాంగణంలో భారత్ స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి గారు, అందే బాబయ్య గారు ఇరువురు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పిలువబడే రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర క్షేత్రం లో అనేక సమస్యలు ముఖ్యంగా రోడ్డు సమస్య మరియు ఇక్కడ స్థానికులు అనేక సమస్యలు వివరించారు కాబట్టి స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ గారు దృష్టి పెట్టి రాయికల్ నుండి రామేశ్వరం వరకు రోడ్ అధ్వానంగా తయారయ్యింది కాబట్టి తక్షణమే రోడ్ పనులు నిర్వహించి ప్రజలకు, వచ్చే భక్తులకు మేలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శేరి విష్ణువర్ధన్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, మిద్దె గణేష్, వెంకనోళ్ల వెంకటేష్, దొడల వెంకటేష్ యాదవ్, బోయ కుర్మయ్య ,వినోద్ నాయక్,రంగన్న గౌడ్, కాసోజు శివ, అనిల్ కుమార్ గౌడ్, జంబుల నర్సింహా, విట్యాల నర్సింహా, శివ శంకర్, ఆకుతోట హన్మంత్, బొక్క కృష్ణ, రాజు నాయక్, లక్ష్మణ చారి, గణేష్ నాయక్, తదితరులు ఉన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు

**- మంజూరైంది ఒక్కరికీ , ఇల్లు కట్టింది మరొకరు..**
**- ఇచ్చోడ మండల కేంద్రంలోని నర్సాపూర్ గ్రామంలో వెలుగు చూసిన ఘటన...**



ఇచ్చోడ సెప్టెంబర్ 18, (నిజం చెబుతాం) ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామంలో ఓ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. నర్సాపూర్ గ్రామనికి చెందిన నందబాయి వైఫ్ ఆఫ్ సంతోష్ అనే మహిళ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అసలు లబ్దిదారు కాకుండా అదే పేరు కలిగిన మరొకరు ఇంటిని చేపట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. పంచాయతీ సెక్రెటరీ చొరవతోనే ఈ నిర్మాణం జరిగినట్లు తెలుస్తోంది.. అసలు లబ్దిదారు భర్త సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం సంతోష్ భార్య నందభాయ్ పేరిట ఇంది రమ్మ ఇల్లు మంజూరు కాగా ఆ విషయం తమకు తెలియకుండానే అదే పేరు గల మరొకరితో పంచాయతీ సెక్రెటరీ ఇంటి నిర్మాణం చూపించారని, మొదటి దశ ఇంటి నిర్మాణ బిల్లు మంజూరు కాగానే అసలు లబ్దిదారు అయిన భార్య నందభాయ్ ని బ్యాంకు కు రమ్మని పంచాయతీ సెక్రెటరీ తీసుకెళ్లి అకౌంట్లో పడ్డ లక్ష రూపాయలను ఇంటి నిర్మాణం చేపట్టిన వారి అకౌంట్లోకి బదిలీ చేయించారని తెలిపారు. ఈ విషయం మా కుటుంబ సభ్యుల దృష్టికి రావడంతో పంచాయతీ సెక్రెటరీ నిలదీయగా బదిలీ చేసిన లక్ష రూపాయలను ఐదు రోజులలో చెల్లిస్తానని లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిన, తరువాత మాట మార్చాడని చెప్పుకొచ్చారు. అయితే ఇదే విషయమై ఇచ్చోడ ఎంపీడీఓకు వివరణ కోరగా ఒకరి పేరిట మంజూరైన ఇల్లు మరొకరు కట్టుకున్న మాట వాస్తవమని, అయితే ఇద్దరి పేరు ఒకటి కావడంతో తప్పిదం జరిగినట్లు ఉ ందని, ఈ విషయంపై కలెక్టర్ కార్యాలయం నుండి వివరణ కోరారని, విచారణ చేసి నివేదిక ను అందిస్తామని తెలిపారు.ఎంపీడీఓ అసలు లబ్దిదారు కాకుండా మరొక ఇంటి నిర్మాణం చేపట్టడం, మొదటి దశను పూర్తి చేసుకోవడం ఎలా సాధ్యమైందని, మొదటి దశకు సంబంధించిన బిల్లులు ఎలా మంజూరు అయ్యాయని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నా, బిల్లు మంజూరు లబ్దిదారులు తప్పకుండా నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద ఫోటో దిగావల్సి ఉంటుంది ఆ ఫోటో దిగితే తప్ప బిల్లు మంజూరు కావు అసలు దబ్బిదారులు ఫోటో దిగనిదే బిల్లు ఎలా మంజూరు అయ్యాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



బోథ్ సెప్టెంబర్ 18,(నిజం చెపుతాం) బోథ్ నియోజకవర్గంలోని భీంపూర్, బజార్ హత్నూర్, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ, నెరడిగొండ, సిరికొండ, తలమడుగు, తాంసి మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన 105 మంది లబ్దిదారులకు మంజూరు కు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం బోథ్ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్మాట్లాడుతూ పేదింటి కుటుంబాలు ఆసుపత్రిలో చికిత్స పొందితే ఆసుపత్రి బిల్లులు ఎమ్మెల్యే కార్యాలయానికి తీసుకొన్తే అన్ని ప్రాసెస్ లు తామే చేసుకుంటామని ఎమ్మెల్యే లెటర్ తో ముఖ్యమంత్రి రికెస్ట్ పంపి మీకు చెక్కు అందేలా చేస్తామని అన్నారు. ఏ సందేహాలు ఉన్నా తమకు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్నారం నూతన ఏఎస్సై గా గొల్లపెల్లి శ్రీనివాస్




జన్నారం,సెప్టెంబర్ 18,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఏ.ఎస్.ఐ గా గొల్లపెల్లి శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వారు సూచించారు.కాగా నూతన ఎఎస్సై శ్రీనివాస్ కు పోలీస్ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

## బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 18(నిజం చెపుతాం)
బోథ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను బోథ్ మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ మెరుగైన సేవల కొరకే మరో నూతన భవనం కొరకు 4 కోట్ల నిధులు మంజూరు చేయించాం మరియు ఈసిజీ మిషనరీ కొరకు హెల్త్ కమిషనర్ ను కలవడం జరిగింది అని తెలియజేసారు అనంతరం నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా పలు రోగులను పలకరించి డాక్టరలతో మాట్లాడి వారి ఆరోగ్య క్షేమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల వివరాలను డాక్టర్ల ద్వారా తెలుసుకున్నారు. ముందస్తుగానే ఆసుపత్రిలో పరికరాల కొరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఇటీవల హైదరాబాద్ లో కమిషనర్ ని ఈసిజి మిషనరీ మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. వీరి వెంట మాజీ జడ్పీటీసీ



సంధ్యారాణి, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, చంద్రమోహన్, రఫీ, ఇఫ్తేకార్ తదితరులు ఉన్నారు

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

ఇచ్చోడ సెప్టెంబర్ 18, (నిజం చెపుతాం) మన దేశ ప్రధాన నరేంద్ర మోడీ 75 వ జన జన్మదిన సందర్భంగా గుడిహత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించి నటువంటి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన, మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ఇచ్చోడ మండలంలోని అడేగామ(కే) గ్రామానికి చెందిన కొత్తూరి సుజాత మాజీ ఎంపిటిసి అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడ్డ బిజెపి ఇచ్చోడ మండల మహిళ మార్చ్ అధ్యక్షురాలు సుజాత మాన దేశ ప్రధానమంత్రి జన్మదిన కార్యక్రమంలో భాగంగా మెగా రక్త శిబిరం లో రక్త దానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం, ఇచ్చోడ మండల బిజెపి



అధ్యక్షులు తెహరే రమేష్, మండల నాయకులు, బిజెపి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల వేతన సమస్యపై మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి వినతి

నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18
భైంసా పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు తమ వేతన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ శాసనసభ్యుడు జి. విఠల్ రెడ్డిని కలిశారు. ఉపాధ్యాయుల వేతన స్కేళ్లలో తేడాలు ఉండడం వల్ల వారు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా వారు విఠల్ రెడ్డిని కోరారు.




## నిరుద్యోగుల పక్షాన పోరాడి కేటీఆర్,జాన్సన్ నాయక్ ల అభినందనలు పొందిన సాయిని ప్రసాద్ నేత!!

జన్నారం,సెప్టెంబర్ 18,(నిజం చెపుతాం న్యూస్)
గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో భాగంగా జరిగిన అవకతవకలను ఖండిస్తూ అక్రమ అరెస్టు కాబడిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, జన్నారం మండల యువ నాయకులు,సాయిని ప్రసాద్ నేత ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఖానాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బుక్య జాన్సన్ నాయక్ అభినందించారు. నిన్న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలను చర్చించుటకు అఖిలపక్ష విద్యార్థి సంఘాలుగా, నిరుద్యోగులుగా ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వెళుతున్న సందర్భంలో ప్రసాద్ నేతను ఆ సమావేశ ప్రాంగణంలో అరెస్టు చేసి అక్రమంగా పోలీస్ స్టేషన్ కు తరలించి తన గొంతునొక్కారు.ఈ సందర్భంగా ప్రసాద్ నేత మీడియాతో మాట్లాడుతూ గ్రూప్ 1 లో జరిగిన అవకతవకల పైన స్పష్టమైన అవగాహన కలిగి సభ్యసమాజానికి తెలియజేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత కుట్రను బహిర్గతం చేస్తారనే భయంతో కనీసం రౌండ్ టేబుల్ సమావేశం కూడా నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.గ్రూప్ 1 ఉద్యోగ నిర్వహణ మరియు మూల్యాంకనం చేసిన విధానంలో జరిగిన తప్పిదాలను,దానికి సంబంధించిన ఆధారాలను నిరుద్యోగుల పక్షాన హైకోర్టుకు సమర్పించి గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరిగాయి తిరిగి పేపర్ కరెక్షన్ లేదా మెయిన్స్ ఎగ్జామ్ ను రద్దుచేసి మళ్లీ






నిర్వహించాలని తీర్పునివ్వడం అనేది నిరుద్యోగులు వారి పక్షాన పోరాడిన ప్రతి ఒక్కరి విజయంగా ప్రసాద్ నేత తెలిపారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని న్యాయం కోసం బాధితులకు అండగా ఉండాలని, ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా గొంతుకుగా వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని పార్టీ పెద్దలు కేటీఆర్,జాన్సన్ నాయక్ లు ప్రసాద్ నేతకు సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మంచాల కృపారాణికి పురస్కారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 నిజం చెపుతాం : నిర్మల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం - రాష్ట్ర విద్యాశాఖ నిన్న నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో సారంగాపూర్ మండలం కౌట్ల (బి)లోని నేతాజీ పబ్లిక్ స్కూల్ సీనియర్ ఉపాధ్యాయురాలు మంచాల



కృపారాణికి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ డి. భోజన్న చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## జన్నారంలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

జన్నారం,సెప్టెంబర్18,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలో గురువారం రోజున ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను మహేంద్ర సంఘం మండల అధ్యక్షులు ఎం ఆర్ నర్సింగ రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలని నుండి బస్టాండ్ వరకు రెండు కిలో మీటర్ల వరకు భారీ సంఖ్యలో ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. బస్టాండ్ సమీపంలోని మహేంద్ర జెండాను ఎగురవేశారు. అనంతరం మహేంద్ర సంఘం భవనంలో సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు జన్నారం మండల తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి, జన్నారం ఎఫ్ డీ ఓ రామ్మోహన్, ఎఫ్ ఆర్ ఓ సుష్మరావు, ఎఫ్ ఆర్ ఓ శ్రీధరచారి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీఖాన్, బిజెపి మండల అధ్యక్షులు మధుసుదన్ రావు. మహేంద్ర సంఘం మండల నాయకులు చిలువేరి నర్సయ్య, నాయకులు పిల్లి మల్లయ్య, కోడిజుట్టు రాజన్న, సూరనేని కొండయ్య, పర్ల కనకయ్య, పిల్లి





నర్సయ్య , పోతు సురేష్ , సంద కృష్ణ , పర్ల శంకర్ , శనిగారపు వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండలం ఇన్చార్జి గా నీయమితులైనదాసరి రాంప్రసాద్ మాదిగ

అదిలాబాద్ సెప్టెంబర్ 18,(నిజం చెపుతాం) ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగ సూచన మేరకు..ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హస్నాపూర్ గ్రామానికి చెందిన



దాసరి రాంప్రసాద్ మాదిగ గారు గత రెండు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం అహర్నిశలు శ్రమించినటువంటి నాయకుడిగా అందరి ఆప్తుడుగా నిబద్ధత గల కమిట్మెంట్ నాయకుడు, కావున వారి సారథ్యంలో ఉట్నూర్ మండల పరిధిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం వారికి ఈ బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.

## డాడీస్ రోడ్ యాప్ క్ర్ స్టిక్కర్లను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ సెప్టెంబర్ 18(నిజం చెపుతాం )రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఆటోమేటిక్ ఎమర్జెన్సీ సేవల కొరకు ప్రారంభించిన డాడీస్ రోడ్ యాప్ %ు=% స్టిక్కర్లను ఈరోజు బోథ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఈయొక్క యాప్ ద్వారా ప్రమాదం జరిగిన చోటు నుంచి దగ్గర్లో ఉన్న ఎమర్జెన్సీ సేవలు



108,100 లకు ఆటోమేటిక్ గా వారికి కాల్ మరియు మెసేజ్ వెళ్లడం జరుగుతుందని అన్నారు. యాప్ ద్వారా మంచి సేవలు అందించాలన్న ఆలోచన గొప్పదని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిస్ట్రిబ్యూటర్ సుగుణాకర్, జిల్లా అడ్వైసర్ రమేష్, ప్రసాద్, గణేష్, నాయకులు ఎలుక రాజు, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారులి

## స్వస్త్ నారి స్వశ క్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**- డాక్టర్. వై. రమేష్, యండి. ప్రత్యేక వైద్య నిపుణులు.**

పాలేరు, ముదిగొండ. సెప్టెంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్ )అభియాన్ కార్యక్రమం స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా గురువారం ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ వై. రమేష్ ఎండి జనరల్ మెడిసిన్ జి జి యచ్ ఖమ్మంస్వస్తే పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సూచన మేరకు గురువారం ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ప్రతి యొక్క మహిళను ఈ కార్యక్రమం లో బాగాస్వామ్యం చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు చేపడుతున్న కార్యక్రమలను ప్రతి యొక్క మహిళసద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి వారి కుటుంబాలను బలోపేతం చేసే లక్ష్యం ఈ కార్యక్రమన్ని ప్రభుత్వం చేపట్టి నట్లు వెల్లడించారు.మహిళాల ఆరోగ్యం పై అవగాహనా పెంచడంతో పాటు మహిళలకు సమహానుకూల వైద్య సేవలు అందిచడమే ముఖ్య ఉద్దేశముగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి మహిళ వారి వారి ఆరోగ్యాలని కాపాడుకొనే ప్రక్రియలో ప్రదానంగా పోసాకారాన్ని





ప్రోత్సహించడం తో పాటు వారి కుటుంబాలను బలోపేతం చేయడమే లక్ష్యం గా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రతేక వైద్య శిబిరం నిర్వహించి మహిళల పట్ల ప్రత్యేక చొరవ చూపనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి వెల్లడించారు.ఈ యొక్క కార్యక్రమం లో ఆయుష్ హొమియో వైద్యాధికారి డాక్టర్ నస్రీన్ జహాన్, సి యచ్ ఓ మధుసూదన్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్ వైజర్స్ లత, పద్మావతి ఆర్ బి యస్ కే వైద్యులు సూర్యప్రకాష్, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ గా ఆరెల్లిమల్లేష్ మాదిగ ఎన్నిక

**- అదిలాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ ను సన్మానించిన తలమడుగు మండల యువకులు**

అదిలాబాద్ సెప్టెంబర్ 18,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు బ్లూ భీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆరెల్లి మల్లేష్ ను సన్మానిస్తూ.. ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులైన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ .. భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా ఇస్తూ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఉమ్మడి జిల్లాలో దళిత వర్గాల నుండి అత్యంత ఉన్నత చదువులు చదువుకొని న్యాయవాద వృత్తిలో రాణిస్తూ జిల్లాలో అందరిని సమన్వయ




పరుస్తూ ఆదర్శంగా నిలుస్తూ అన్ని విషయాలపై సంపూర్ణమైన సమర్ధవంతమైన పట్టుగలిగిన ఆరెల్లి మల్లేష్ ... జిల్లా కలెక్టర్ రాజర్షిషా డివిఎంసి మెంబర్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగ, సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గొంటిముక్కుల ప్రేమేందర్ మాదిగ, జువ్వక నరసింహులు, నిట్యాడి నగేష్ మాదిగ, అఖిలేష్ ఏల్పుల శివ, అరవింద్, ప్రసాద్ ఆశన్న యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ జడ్పీటిసి అభ్యర్థిగా బూసి రెడ్డి శంకర్ రెడ్డి

భద్రాచలం సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇండిపెండెంట్ అభ్యర్థిగా తాను జెడ్పీటిసి అభ్యర్థి గాపోటీ చేయనున్నట్లుగా ప్రకటించిన ప్రముఖ కాంట్రాక్టర్ భూసిరెడ్డి శంకర్ రెడ్డి.బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన భూసి రెడ్డి శంకర్ రెడ్డి నేడు భద్రాచలంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం, బూర్గంపాడు అభివృద్ధికి నేతలు ఎవరు ముందుకు రావడంలేదని అభివృద్ధి చేయడం లేదనివిమర్శించారు.తాను రాబోయే ఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం, అభివృద్ధి చేయడం కోసం జడ్పీటిసి అభ్యర్థిగా ఇండిపెండెంట్గా పోటీ చేయనున్నట్లు పేర్కొన్నారు..



# ప్రైవేట్ మెడికల్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి:అల్లాడి పాల్ రాజ్



భద్రాచలం సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఆదర్శనగర్ కాలనీమాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడిపాల్ రాజ్,పాల్గొనిమాట్లాడుతూభద్రాచలం పట్టణంలోని ప్రవేట్ మెడికల్ షాప్ (మందుల షాపు) ల్లో అర్థ రూపాయి కి అమ్మవలసిన టాబ్లెట్ ఐదు రూపాయలకు అమ్ముతున్నారని, దీన్ని అరికట్టే నాధుడే లేడని భద్రాచలంలోని మెడికల్ షాపులు సిండికేట్ గా మారి మెడికల్ దందా చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏజెన్సీలో ఉన్న పేద ప్రజల్ని దోచుకుంటూ పెద్దపెద్ద ఆఫీసర్ లకు తాయిలాలు ఇస్తూ నిరుపేదల మీద భారం మోపుతున్నారని అన్నారు. మెడికల్ మాఫియా పైన జిల్లా కలెక్టర్, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ మెడికల్ షాపులకు అక్రమ మార్గంలో లైసెన్స్ ఇప్పించి మెడికల్ దందాను ప్రోత్సహిస్తున్న సిండికేట్ వ్యవహారంపై ప్రభుత్వం దర్యాప్తు చేసి మెడికల్ షాప్ అక్రమ అధిక రేట్ల తగ్గింపు కు ఉన్నదా అధికారులు చొరవ చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలంలో అన్ని తానై మెడికల్ షాప్ లు నిర్వహిస్తున్న ఆ ఒక్కడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ మెడికల్ దందా పై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ, తుమ్మల రాణి,అల్లాడి జయ, ఎర్ర పోతుల నరసమ్మ,దేగల వెంకటమ్మ,దాసరి రమణ,దాసరి సామ్రాజ్యం, గొల్ల రమణమ్మ, గంగా భారతి, తుమ్మల విజయ,బట్టు లక్ష్మి ,బట్టు జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గుపాడు లో వైద్య శిబిరం..

చర్ల సెప్టెంబర్ 18( నిజం చెపుతాం ) సత్యనారాయణపురం పిహెచ్సిసి పరిధిలోని బూరుగుపాడు గ్రామంలో వైద్య అధికారిని దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ నగేష్ ఆర్టిటి మలేరియా పరీక్షలను నిర్వహించి ముగ్గురు జ్వరపీడితలను గుర్తించారు ఉచితంగా మందులను పంపిణీ చేశారు గ్రామంలో మలేరియా లేదని నిర్ధారించారు గర్భిణీలకు పరీక్షలు చేసి సురక్షిత ప్రశవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పనిసరిగా రావాలని తెలిపారు మురికి నీరు నిలవలు లేకుండా చూసుకోవాలని దోమతెరలు వాడాలని పరిశుభ్రమైన నీటిని త్రాగాలని గ్రామస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ బాబురావు సూపర్వైజర్ తిరుపతమ్మ



ఏఎన్ఎం ముత్తమ్మ. వేణు వైద్య సిబ్బంది. ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి





**- సర్కిల్ ఇన్స్పెక్టర్-రాజు వర్మ**

చర్ల సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలెం రాజు వర్మ సూచించారు స్థానిక గ్రంథాలయంలో చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆదేశాల మేరకు గురువారం మాదక ద్రవ్యాల పై. విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది సదస్సుకు ముఖ్యఅతిథిగా సీఐ రాజు వర్మ ఎస్ఐ కేశవ్. హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు గంజాయి మద్యం మరికొన్ని మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు ఎక్కువ శాతం యువతే గురి అవుతున్నారని అన్నారు దీని వలన కుటుంబాలు చిన్నాభిన్నమై రోడ్డున పడుతున్నారని అన్నారు ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ విద్యాలయం ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం గ్రంథా పాలకులు వంశీకృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బీజేపీ సేవాపక్షంలో భాగంగా గోదావరి మాత విగ్రహ పరిసర శుభ్రత,స్వచ్ఛభారత్ శ్రమదాన్ నిర్వహణ



భద్రాచలం సెప్టెంబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న బీజేపీ సేవాపక్షం %-% 2025 కార్యక్రమాల్లో భాగంగా, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గోదావరి మాత విగ్రహం పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, మాట్లాడుతూకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,స్థాపించిన గోదావరి మాత విగ్రహం మనకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, జీవనాధార ప్రాధాన్యత కలిగినది. అలాగే భద్రాచలంలాంటి పవిత్ర క్షేత్రంలో నది పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా మనం భవిష్యత్తు తరాల కోసం సంప్రదాయాన్ని కాపాడుతున్నాం.అదే విధంగా దేశవ్యాప్తంగా 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు జరుగుతున్న సేవాపక్షం ఉద్దేశం ప్రజల్లో సేవా భావనను పెంచడం.ఈ కాలంలో రక్తదానం శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, శుభ్రతా డ్రైవ్‌లు, మొక్కల నాటడం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదే క్రమంలో గోదావరి తీర శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్రశేఖర్, కో కన్వీనర్ పేరం ఉపేందర్, శేరు శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులలో పాల్గొన్న మంత్రి పొంగులేటి.

పాలేరు, కూసుమంచి. సెప్టెంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు.
కూసుమంచి గ్రామంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన.
చేగొమ్మ గ్రామంలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన మరియు రూ.2.75 కోట్ల అంచనా అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపనకేశవాపురం గ్రామంలో రూ.20.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన.కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండల లబ్ధిదారులు 20మందికి కల్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.



# పి.డి.ఎస్.యూ జిల్లా 3వ మహాసభ లో నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



భద్రాచలం సెప్టెంబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సెప్టెంబర్- 16,17 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా మహాసభలు ఎంతో స్ఫూర్తిదాయకంతో జరిగాయని మొదటి రోజు పట్టణంలో విద్యార్థి ప్రదర్శన, రెండవ రోజు ప్రతినిధుల సభ జరిగాయని.రెండవ రోజు ప్రతినిధుల సభలో గత మహాసభ నుండి జరిగిన విద్యార్థి ఉద్యమ కార్యక్రమాలను చర్చించుకొని భవిష్యత్ ఉద్యమ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ ప్రకటించారుజిల్లా నూతన కార్యవర్గం,1) వి విజయ్,జిల్లా అధ్యక్షుడు 2) రాజేశ్వరి,జిల్లా ఉపాధ్యక్షురాలు3) జె గణేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి4) డి అరుణ్,జిల్లా సహాయ కార్యదర్శి
5) పల్లవి,కోశాధికారికార్యవర్గ సభ్యులు6) ప్రశాంతి,7) దీపిక
8) లోకేష్,9) రాజేష్,10) సందీప్
11) సంతోష్,12) జీవన్,13) జంపన్న,14) దిలిప్,15) సాయి కిరణ్,16) కో అప్షన్,17) కో అప్షన్
18) కో అప్షన్,19) కో అప్షన్
జిల్లా నూతన కార్యవర్గాన్ని 19 మందితో అందులో నాలుగు కోఆప్షన్ లతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను రూపొందించి ఆమోదించుకోవడం జరిగింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించండి

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి**
**- బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలి**
**- విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు**
**ఏఐఎస్ఎఫ్ నేత లక్ష్మణ్**



బోనకల్: సెప్టెంబర్ 18 నిజం చెపుతాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ లో గురువారం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సమస్యలు విలియతాండం చేస్తుంటే ప్రభుత్వం అంటి అంటనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కనీసం విద్యారంగం పట్ల విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు విద్యారంగం పట్ల గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విద్య వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందన్నారూ శిథిలావస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థుల అనుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలను మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీటమేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ హామీలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అదేవిధంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళనకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా. వంశి మనోజ్ ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల నాయకులు సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు నుండి కేశ్వాపురం వరకు రోడ్డు విస్తరణకు గ్రీన్ సిగ్నల్..

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య..**





పాలేరు, జీళ్ళచెరువు. సెప్టెంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్ )కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు నుంచి కేశ్వాపురం వరకు రోడ్డు విస్తరణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం కోసం రూ.300లక్షల నిధులను మంజూరు చేసినట్లు ప్రకటించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున, ప్రజల తరుపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు చెబుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో ఉమ్మడి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మా మంత్రి కి రుణపడి ఉంటామని తెలిపారు.

# శభాష్ డాక్టర్ రామకృష్ణ

**- 8 ఏళ్ల గౌతమ్ ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు...**
**- మూడు గంటల శ్రమించి ఆపరేషన్ చేసి గౌతమ్ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్యులు...**





భద్రాచలం సెప్టెంబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో,ఒక కష్టతరమైన ఆపరేషన్ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,అల్లూరి సీతారామరాజు జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్ అనే 8 ఏళ్ల బాలుడి ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు వైద్యులు, సిబ్బంది.గన్నవరానికి చెందిన 8 సంవత్సరాల గౌతమ్,ఆడుకుంటున్న క్రమంలో స్క్రూ డ్రైవర్, మింగడంతో, విపరీతమైన కడుపునొప్పి రావడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెనువెంటనే తీసుకురావడంతో ఆ కండిషన్ లో ఉన్న ఆ బాలుడిని పరీక్షించి, వెంటనే స్పందించి సంబంధిత పరీక్షలు నిర్వహించి, పేగులో ఇరుక్కుపోయిన 6 సెంటీమీటర్ల స్క్రూ డ్రైవర్ ను గంటల సమయం శ్రమించి తొలగించి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ, మరియు వైద్యులు మరియు సిబ్బంది సహాయంతో విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించి ఆ స్క్రూ డ్రైవర్ ను బయటికి తీసి గౌతమ్ ప్రాణాలు కాపాడారు, లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఆపరేషన్ ఎటువంటి రూపాయి కూడా ఖర్చు కాకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో నిర్వహించిన వైద్యులకు, మరియు సిబ్బందికి బాలుడు కుటుంబ సభ్యులు, మరియు వారి గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఇంతటి మంచి కార్యక్రమానికి పూనుకున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు, వైద్యులు, సిబ్బందికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్య క్రమం

**- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.**

నేరేడుచర్ల సెప్టెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో డా. నరేష్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.పున్ననాగిని,మండల వైద్య అధికారి పాల్గొని దాదాపు 56 మంది పిల్లలు, స్త్రీ లకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు అందచేశారు ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అధికారులు సి.హెచ్.ఓ. సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, వెంకటేశ్వర్లు డి. ఈ.ఓ. జ్యోతి, ఏఎన్ఎం రేణుక పాల్గొన్నారు



# ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్

**- డాక్టర్ యనగందుల నాగరాజు వైద్యాధికారి, పి హెచ్ సి నాగారం**




నాగారం అక్టోబర్ 18. నిజం చెపుతాం...గురువారం నుండి అక్టోబరు 2 వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగారం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని, ఈ ఎన్ టి ,నేత్ర,రక్తపోటు,మధుమేహం, దంత, నోటి, రొమ్ము,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ, ప్రత్యేక నిపుణులతో పరీక్షలు, మాతా శిశు సంరక్షణ, స్థానికంగా లభించే పౌష్టికాహార తెలియపరచడం మొదలగు విషయాల గురించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సేవలు ఆరోగ్య శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖ ద్వారా లబ్ధి దారులకు అందే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్పెషలిస్ట్ డాక్టర్ మానసిక వైద్య నిపుణురాలు ద్వారా వైద్య పరీక్షలు నూర్జీభా నిర్వహించడం జరిగింది.మానసిక వైకల్యం, మానసిక సమస్య, మానసిక వత్తిడి,ధూమపానం, మద్య పానం,,డ్రగ్స్, గంజాయి, బానిస అయినవారిని పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పీహెచ్ఎన్ఓ అరుణ కుమారి, సూపర్ వైజర్ రామచంద్ర, వినోద, నర్సింగ్ ఆఫీసర్ సుజాత , యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, నాగరాజు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్య క్రమం.

**- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.**



నేరేడుచర్ల సెప్టెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో డా. నరేష్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.పున్ననాగిని,మండల వైద్య అధికారి పాల్గొని దాదాపు 56 మంది పిల్లలు, స్త్రీ లకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు అందచేశారు ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అధికారులు సి.హెచ్ఓ. సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, వెంకటేశ్వర్లు డి. ఈ.ఓ. జ్యోతి, ఏఎన్ఎం రేణుక పాల్గొన్నారు

# పోలీస్ ప్రజా భరోసా -సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం



నేరేడుచర్ల, సెప్టెంబర్ 18/నిజం చెపుతాం న్యూస్: దిర్శించర్ల గ్రామంలో నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నందు సి. ఐ. చరమంద రాజు, స్థానిక ఎస్. ఐ. రవీందర్ సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమం నందు ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా ఈరోజు ఈ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని, ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. నేరాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఎడ్లబండ్లకు బైకులకు రేడియం స్టిక్కర్లు బహుకరణ

**- ప్రాణాలు అమూల్యం... చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదాన్ని తప్పిస్తుంది నినాదంతో అవగాహన కార్యక్రమం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, గ్రామస్తులు**



నాగారం అక్టోబర్ 18. నిజం చెపుతాం...నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిల్ ఉపేందర్ రావు ఆధ్వర్యంలో ప్రాణాలు అమూల్యం చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదాన్ని తప్పిస్తుంది నినాదంతో అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎడ్లబండ్లకు, బైకులకు, రేడియం స్టిక్కర్లు అంటించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళలో రోడ్డుపై ఎడ్ల బండ్లు సంచరించడం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి . వాహనాలు ఢీకొనే సంఘటనలు పెరగడంతో ఎడ్ల బండి వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు అతికించినట్లు తెలిపారు. రాత్రి వేళలో లైట్ ఫోకస్ పడగానే ఈ స్టిక్కర్లు ఎర్రటి వెలుగుతో ప్రతిబింబిస్తాయని దీనివలన వెనక నుండి వచ్చే వాహనాలు ఎడ్ల బండ్లను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు.దీనికి గ్రామస్తులు, రైతులు, వాహనదారులు, సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాగు సరస్వతి వెంకన్న, సత్తిరెడ్డి, విశాఖ విద్యాసాగర్, కృపాకర్ రెడ్డి, పెరమళ్ళ జాన్ వెస్లీ, తిగుళ్ల కృష్ణమూర్తి, గట్టు రవి, కల్లెట్లపల్లి రాములు, సూరయ్య, వెంకన్న, గోడిశాల అనిల్, పులిగిండ్ల వెంకన్న, వల్లాల సత్తయ్య, జంపాల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనడం అవివేకం లంబాడి జేఏసీ నాయకులు



హుజూర్ నగర్ సెప్టెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ హుజుర్నగర్ పట్టణ హాల్ నందు జరిగిన లంబాడి జేఏసీ ముఖ్య నాయకులు సమావేశం జరిగినది. ఈ సమావేశం నందు పలువురు నాయకులు మాట్లాడటం జరిగింది. కోయ, గోండు జాతివారు లంబాడి సామాజిక వర్గం పై చేస్తున్నా విష ప్రచారాన్ని ఖండిస్తూ ఎస్టీ జాబితా నుండి లంబాడి వారిని తీసివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ఈ నెల 26 వ తారీఖున ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం చేసినారు. ఈ సమావేశంలో పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ ని ఈ నెల 26- 09- 2025(శుక్రవారం) నాడు నిర్వహించాలని తీర్మాన చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఛలో హుజూర్ నగర్‌లి పిలుపునిస్తూ తెలంగాణలో లంబాడీల అస్థిత్వం కాపుడుకోవడానికి ఈ నెల జరిగే లంబాడీల ఆత్మగౌర ర్యాలీనీపార్టీలకు అతీతంగా బంజారా పెద్దలు మేధావులు విద్యార్థి లోకం ఉద్యోగస్తులు,సంఘం నాయకులు మహిళ లు, కర్షకులు, కార్మికులు, రైతులు,ప్రజలు అందరూ భారీ ఎత్తున పాల్గొని లిలంబాడి సామజిక వర్గం పై జరుగుతున్న విష ప్రచారాన్ని కుట్రలను తిప్పికొట్టాలని, %ర్% జాబితా నుంచి లంబాడి లను తొలగిస్తే రాబోవు తరాలు అవస్థలు పడాల్సి వస్తుంది అని కాబట్టి ప్రతి ఒక్కరు మేల్కొని ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేసి కోయ, గోండు నాయకుల చెంప చెళ్ళుమనిపించేలా ర్యాలీని విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం నందు గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది నగేష్ రాథోడ్, లంబాడి హక్కుల పోరాట సమితి అధికార ప్రతినిధి బాణావతు వెంకట్ రామ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుగులోతు నాగరాజు నాయక్, మాజీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ వెంకటేశ్వర్లు గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులు మధు నాయక్, జిహెచ్ పిఎస్ సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య నాగు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య చంద్రమౌళి నాయక్, అజ్మీర నాగరాజు నాయక్, అజ్మీర చందు నాయక్, గుగులోతు నరసింహా నాయక్, రామ్ కోటి నాయక్, గుగులోత్ నాగరాజు నాయక్, లావురి వెంకటేశ్వర్లు, బాణావత్ నాగరాజు, హరికృష్ణ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలి



హుజూర్ నగర్ సెప్టెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బీసీ నేత జడ శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మరో బీసీ నేత జక్కుల రమేష్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకే తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలని గ్రూప్ 1 ఫలితాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ కు వెళ్లకుండా గ్రూపు 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా భావి భారత పౌరులైన విద్యార్థులకు, సంబంధించిన విధానాన్ని సక్రమంగా నిర్వర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నే కాకుండా విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 30 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని విద్యార్థులకు సంబంధించిన సబ్జెక్టులు బోధించేందుకు సరైన సిబ్బంది లేరని ముఖ్యంగా మ్యాథ్స్, సైన్సు, ఇంగ్లీషు బోధించేందుకు టీచర్లు లేక ఇతర రాష్ట్ర విద్యాలతో పోల్చుకుంటే పోటీ పరీక్షల్లో మన రాష్ట్ర విద్యార్థులు వెనుకబడిపోతున్నారన్న నిజాన్ని పాలకులు గ్రహించాలని కేవలం ఎన్నికల కొరకు ప్రజాకర్షణ పథకాలు పెట్టడం వల్ల రాష్ట్ర ఆర్థికంగా కుదేలు అయిపోయిందని ఒకపక్క ఫీజు రియంబర్స్మెంట్ అందక స్కూళ్లు, కాలేజీలు మూతపడే పరిస్థితి దాపురించిందని మరోపక్క ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేశారని అంగన్వాడీ టీచర్ల సమస్యలు అలాగే పరిష్కృతగా ఉన్నాయని బీసీ రిజర్వేషన్లు కూడా అయోమయంతో ఉండి స్థానిక ఎన్నికలు జరుగుతాయా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారని ఇంకా ముఖ్యంగా యూరియా కొరకు రైతులు పడుతున్న వెతలు వర్ణనాతీరవని ఇంత గందరగోళం మధ్య ప్రభుత్వం నడుస్తున్నదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల పట్ల శ్వేత పత్రం విడుదల చేసి తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరి సలహాలు తీసుకొని ముందుకు సాగాలని ప్రజలకు అవసరమైన విద్య విషయంలోనూ వైద్యం విషయంలోనూ అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు

# పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర సందర్శన



నాగారం అక్టోబర్ 18. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పసునూర్ లో గల తెలంగాణ మోడల్ స్కూల్ 9 మరియు 10వ తరగతి విద్యార్థులు వృత్తివిద్య కోర్సులో పారిశ్రామిక క్షేత్ర సందర్శనలో భాగంగా నాగారం మరియు తిరుమలగిరి మండలంలో క్షేత్ర సందర్శన చేశారు. క్షేత్ర సందర్శన ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ క్షేత్ర పరిశీలన పొందిన విజ్ఞానం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. బ్యూటీ అండ్ వెల్నెస్ విద్యార్థులు తిరుమలగిరి మండల పరిధిలో పూజిత బ్యూటీపార్లర్ నీ సందర్శించి మేకప్ ఫేషియల్ హెయిర్ స్టైల్ తదితర అంశాల మీద బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు పూజిత విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా ఐ టి అండ్ ఐ టి ఈ ఎస్ విద్యార్థులు నాగారం మండలం మండల పరిధిలోని లక్ష్మి డిజిటల్ ఫోటో స్టూడియోస్ సందర్శించి ఫోటో తీయడం అదేవిధంగా యానిమేషన్ సంబంధించి నైపుణ్యాన్ని నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు వృత్తి విద్య ఉపాధ్యాయులు తిరుమల సాయిరాం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వేచ్ఛత హిసేవ కార్యక్రమం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగముగా స్థానిక పోలీస్ స్టేషన్ మరియు బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రతిజ్ఞ నిర్వహించి స్వచ్ఛత కార్యక్రమము నిర్వహించుట జరిగినది ఇట్టి కార్యక్రమములో ఎం అశోక్ శానిటరీ ఇన్స్ పెక్టర్, హుజూర్ నగర్ టౌన్ ఎస్సై బి. మోహన్ వారి బృందం, పాఠశాల హెచ్ఎం డి. నర్సి రెడ్డి ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థినులు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు

# సీతారాంపురంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు త్వరగా పూర్తి చేయాలని సిపిఎం పార్టీ పాదయాత్ర






**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం సీతారాంపురం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయాలని సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి సీతారాంపురం నుండి హుజూర్నగర్ ఆర్డిఓ ఆఫీస్ వరకు 13 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగినది వారు మాట్లాడుతూ సీతారాంపురం 2017 గత రాష్ట్ర ప్రభుత్వం 25 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేసి కొన్ని ఇండ్లు స్లాబ్ చేసి గదులు నిర్మించినారు మిగిలినవి గోడలు నిర్మించకుండా వదిలేశారు ఈ విషయంలో గ్రామంలో అర్హులైన పేదవారు అనేకమారులు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదు అందువలన ఈరోజు జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి ఆర్డిఓ గారికి ఫోన్ లో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదల కు పంచాలని వారు డిమాండ్ చేసినారు ఇంతకుముందు ఈ విషయంపై పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో పార్టీ ఆధ్వర్యంలో గత పది నెలలుకు పైగా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నారు తాసిల్దార్ కి పలుదాపాలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ధర్నాలు చేశాము ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదవారికి పంచాలని డిమాండ్ చేశారు ఈ విషయంపై ఆర్డివో మాట్లాడుతూ రెండు నెలల పూర్తి చేసి వాటిని పేదలకు పంచుతానని ఫోన్లో సమాధానం చెప్పినారు అట్టి విషయంపై ఇప్పటికైనా స్పందించి ఈ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఇల్లు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేయడం జరిగినది సిఐటియు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలగజేటు జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి షేక్ సైదులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం సిద్ధల వెంకటయ్య వెల్లం శెట్టి వీరస్వామి షేక్ కాసిం షేక్ సైదా తంగేళ్ల గోపరాజు మాధవరావు భిక్షం వీరస్వామి అరవింద్ సీతారాములు భారత్ సైదమ్మ సేలం బుజ్జిబాబు వెంకటనారాయణ తిరపయ్య వీరబాబు చిన్న సాయిలు మల్లయ్య పర్వతాల భాస్కర్ సరిత ఎల్లమ్మ వీరస్వామి నరేష్ ఏసు సైదులు సంబయ్య కోటమ్మ తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆరోగ్యమే లక్ష్యం



గరిడేపల్లి సెప్టెంబర్ 18(నిజం చెపుతాం) గురువారం రోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ ఎల్బీనగర్ గ్రామంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సరోజ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ బి నరేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అక్టోబర్ రెండో తారీకు వరకు ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలన్నారు. వారు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిని మార్చుకోవాలి అన్నారు. చిన్నపాటి వ్యాయామం, నడక, యోగ చేయాలన్నారు. అదేవిధంగా ఆహారంలో కూడా ఉప్పు, నూనెల పరిమాణాన్ని తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ సంబంధించి అన్ని రకాల వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మొత్తం 42 మందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది అన్నారు. రేపు 19వ తారీకు చిన్న పిల్లల వైద్య నిపుణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి నందు అందుబాటులో ఉంటారు. కావున చిన్న పిల్లలకు సంబంధించిన రుగ్మతలు ఎవరికైనా ఉన్నట్లయితే వారు వచ్చి పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఎన్.అంజయ్య గౌడ్, వెంకటరమణ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు కవిత, విజయ, ఆషా కార్యకర్తలు భవాని, వెంకటమ్మ, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం భక్తులకు పెట్టడం మహాత్మ్యాగ్యం..

**- అలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు.**

**- చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు.**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 18(నిజం చెపుతాం)ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మానేపల్లి హిల్స్ భువనగిరి నందు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో ప్రతిష్టాపన చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తుల తాకిడి రోజురోజుకి పెరగడంతో స్వామివారి నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమం వేల సంఖ్యలో వచ్చిన భక్తులు స్వీకరించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం దేవస్థానంకు కూత వేటు దూరంలో వెలసిన స్వర్ణగిరీశునికి దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో నిత్యం రెండు నుంచి ఐదు వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని అన్నం పరబ్రహ్మ స్వరూపం అది భక్తులకు అందించడం మహాభాగ్యమని, ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అడుగడుగునా మంచినీటి సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్ స్థలంతో సుమారు 22 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ నిర్మాణం చేయబడిందన్నారు. అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు మాట్లాడుతూ... ఈ స్వర్ణగిరి ఆలయం భవిష్యత్తులో తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచనుందని నిత్యం వేల మందికి అన్న ప్రసాద వితరణ చేయడం చాలా గొప్ప విషయమని, స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న తిరుపతి శ్రీనివాసుని దర్శించుకున్న అనుభూతిని పొందామని,ఆలయంలో ముఖ్యంగా జల నారాయణుడు వచ్చిన భక్తులను ఆకట్టుకుంటున్నట్లు భక్తులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## గ్రామపంచాయతీకి కేటాయించిన భూమిని మాయం చేయాలని చూస్తున్న బడా నాయకులు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)

హుజూర్నగర్ మండలం కేంద్రం లో మర్రిగూడెం పంచాయతీకి గత ప్రభుత్వంలో 2022లో గ్రామపంచాయతీ భవనం కోసం కొందరు దాతలు ముందుకు వచ్చి ఐదు కుంటల భూమిని గ్రామపంచాయతీకి కేటాయించి గ్రామపంచాయతీలో ని ప్రజలతో నిర్ణయం మరియు ప్రత్యేక అధికారి నిర్ణయం తీసుకొని ఆమోదం పొంది నిర్మాణం మొదలు పెట్టే సమయంలో మరొక కుంట భూమిని మరొక దాత గ్రామపంచాయతీకి ఇవ్వటం జరిగినది దీనితో గ్రామపంచాయతీ స్థలం చాలా విశాలంగా ఉందని అంగీకారం తెలియజేసినారు కొంతమంది తమ స్వలాభం కోసం దిగుజారిపోతున్నారు అక్కడ గ్రామపంచాయతీలో వారికి కొంత భూమి కలదు ఆ భూమి రెక్కలు రావడం కోసం కొంతమంది చేతులు కలిపి కొంత స్థలాన్ని ఎరగా చూపుతూ పక్కనే ఉన్న భూమికి రెక్కలు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు ఈ విషయం గ్రామములో వినిపిస్తున్న మాటలు ఆరుకుంటల భూమిలో విశాలమైన గ్రామపంచాయతీ భవనంతో పాటు మరొక భవనం ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేసుకోవచ్చు అనే భావన వినిపిస్తున్నాయి ఆ రెండు కుంటలో భూములు ప్రజలకు ఉపయోగపడే మరొక భవన్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు ఇలా కాకుండా గ్రామపంచాయతీ నిర్మాణ విషయంలో స్వలాభ రాజకీయ కోసం జోక్యం వద్దని హెచ్చరిస్తున్నారు దీంతో అధికారులు చొరవ తీసుకొని గతంలో పాలకమండలం ఆమోదించిన తీర్మానాన్ని ఆమోదించాలని ప్రజలు కోరుకుంటున్నారు అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అని అన్నట్లు మర్రిగూడెం గ్రామపంచాయతీ విషయంలో జరుగుతున్న పరిణామం

## నూతన ఎంపీడీవో. కు స్వాగతం పలికి సన్మానం చేసిన జీ కె వీధి వైస్సార్ పార్టీ నాయకులు.



నిజం న్యూస్ గూడెం కొత్తవీధి మండలం సెప్టెంబర్ 18 అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలనికి .అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఏవోగా విధులు నిర్వహిస్తు జీకే వీధి మండల ప్రజా పరిషత్ నూతనంగా నియమితులైన ఎంపీడీవో రవణ బాబు కు జీకే వీధి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కె రామకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి బి లక్ష్మణ్ దుస్సాల్వ మొక్కతో సన్మానం చేసి సాధారణంగా స్వాగతం పలుకారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జీకే వీధి మండలాల్లో అన్ని పంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులను సమన్వయం పరుస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జికే విధి సర్పంచ్ భర్త కృపానందం. వార్డ్ మెంబర్ ఆంజనేయులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులను వేధిస్తున్న మరుగుదొడ్ల సమస్య



కోదాడ, సెప్టెంబర్ 18 ( నిజం చెపుతాం ) కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు.దీనిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య 570.అందరికి విరామ సమయాలు ఉండేది ఒకేసారి.అప్పుడే వారికి తీవ్ర సమస్య ఎదురవుతుంది.ఇచ్చే 10 నుంచి 15 నిమిషాల బ్రేక్ సమయంలో వారి అత్యవసరాలను తీర్చుకోవడానికి ఉన్న మరుగుదొడ్ల కోసం ఉగ్గ పట్టాల్సిందే.ఉన్న నాలుగు మరుగుదొడ్లలో ఒకటి ఉపాధ్యాయులకు పోను, మిగిలిన మూడింటిని అత్యవసరాలు తీర్చుకోవడానికి పావు గంట నుంచి అర్ధగంట వరకు క్యూలో నిల్చొన్నా సమయం సరిపోక వేచి చూసి ఆపుకోలేని పరిస్థితి ఉందని,దీంతో కొందరు బాలికలు తెలిసిన వారి ఇళ్లకు,క్లాస్ మధ్యలో కొంత మంది లేచి తమ అవసరాలను తీర్చుకుంటున్నారు.పాఠశాలకు సంబంధించి ఈ విషయమై ఆరు నెలల క్రితమే ఉపాధ్యాయులు కలెక్టర్ ను కలిసి వివరించినప్పటికి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఇప్పటికైనా పాలకులు,ఉన్నతాధికారులు స్పందించి ఈ దసరా సెలవులకు మొదలుపెట్టి అదనముగా మరుగు దొడ్లను ఏర్పాటు చేయాలని విద్యార్థినిలు,వారి తల్లితండ్రులు కోరుచున్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**- రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి**

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలుచేయలని మహాసభ డిమాండ్**




కాకినాడ, సెప్టెంబర్ 18 (నిజం ప్రతినిధి):కాకినాడ, టీచర్స్ హోమ్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుభందం తొమ్మిదవ కాకినాడ జిల్లా మహాసభను జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ అంగన్వాడీ ఫెడరేషన్ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జికి మరియు సీతారాం ఏచూరి తదితర అశువులుబాసిన అమరులకు నివాళులు అర్పిస్తూ సంతాపం తెలియజేసారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి 3ఏళ్ల పోరాటాల కార్యకలాపాల నివేదికను, జమా ఖర్చులను మహాసభలో ప్రవేశపెట్టగా కాకినాడ జిల్లా అంగన్వాడీ 9 ప్రోజెక్టుల ప్రతినిధులు చర్చించి ఆమోదించారు.ఈ మహాసభలకు అంగన్వాడి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఈ బేబీ రాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీరోచితంగా అంగన్వాడీలు చేసిన 42 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన హామీలను, కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేలు చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పధికాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కండిషనల్ అపోయింట్మెంట్ అంగన్వాడీలను ఐ సి డి ఎస్ అధికారులు 2020 లో అందరిని కొనసాగించాలని అప్పటి ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా నోటిఫికేషన్ ఇవ్వడం మానుకోవాలని హితవుపలికారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీల ఐక్యతను విచ్చిన్నం చేయాలని ఉరుపేరు లేని సంఘాలను చర్చలకు పిలవడం, పోరాడే అంగన్వాడీలను అవమానించడమేనని అన్నారు. కుట్రలను తిప్పికొట్టడానికి, సమస్యలు పరిష్కరించుకోవడానికి అంగన్వాడీలు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రణమ, దారపురెడ్డి క్రాంతి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, పలివేల వీరబాబు, రొంగల ఈశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, భారతి, వేణి, నాగలక్ష్మి , ఉమా అంబెద్కర్ కోనసీమ జిల్లా అంగన్వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి సౌహార్ద సందేశం అందించారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎస్తేరు రాణి, దాడి బేబీ, చామంతి, జ్యోతి, బుల్లెమ్మ, లక్ష్మి, సావిత్రి, నాగమణి, ధనలక్ష్మి, మేరీ సమాధానం, రాజేశ్వరి మరియు 80 సెక్టార్ల నుండి నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు స్వేచ్ఛ సమానత్వం కోసం ఉద్యమించాలి

**- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:18(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ(ఐద్వా) అఖిలభారత ప్రజాతంత్ర మహిళా మూడవ మహాసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా కోశాధికారికల్లూరి నాగమణి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ...మహిళలు స్వేచ్ఛ సమానత్వం కోసం ఉద్యమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్పోరేట్ ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను వేగవంతం చేస్తుంది అని అన్నారు. శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదని మహిళా హక్కులే మానవ హక్కులలో భాగమే కానీ బిజెపి ప్రభుత్వం మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొచ్చి మహిళా హక్కులను హరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, గృహ లక్ష్మి,మహాలక్ష్మి, గృహ జ్యోతి వివిధ పేర్లతో పథకాలు పెట్టి ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ఒకటి తప్ప మిగతా వన్నీ పూర్తిగా అమలు చేయలేదని గ్యాస్ సబ్సిడీ రెండు మూడు నెలలకే తప్ప మిగతాది రాలేదని మహిళలకు సామాన్య 2500 నేటికీ ఊసు లేదని ఆసరా,వితంతు పెన్షన్లు కొత్తవి ఇవ్వలేదని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లువిఫలమైన యని మహిళలు స్వేచ్ఛ,సమానత్వం కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ మహాసభలో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారని ఈ కమిటీ మహిళా సంఘం అన్ని వార్డులలో విస్తరింపజేసి ఐద్వాని ముందుకు తీసుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఐద్వ జిల్లా కమిటీ సభ్యురాలు మాయరాని,ఐద్వా నాయకురాలుదాసరి మంజుల,మాటూరి కవిత,గద్దె లత,గంధ మల్ల బాలమణి,సింగన బోయిన లావణ్య వల్దాసు జంగమ్మ,బందేల అనసూయ,తాడూరి కలమ్మ,దండులత,సునీత,మంగ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 18..నిజం చెపుతాం న్యూస్...ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం బీజేపీ పట్టణ అధ్యక్షుడు దునే శ్రీనివాసు ఆధ్వర్యంలో గురువారం రామచంద్రాపురం ఏరియా ఆసుపత్రి సిబ్బంది సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీనివాసు మాట్లాడుతూ,.... రక్తదానం ఒక మహొన్నత సేవ అని,దీ మనం అవసరంలో ఉన్నవారికి రక్తాన్ని అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ “సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్” మంత్రం తో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలన ను అందించే దిశ గా ఒక కొత్త మార్పు కు శ్రీకారం చుట్టారని,అలాంటి మహొన్నతమైన వ్యక్తి మన దేశ ప్రధానమంత్రి కావడం మన అదృష్టం అని కొనియాడారు.కార్యక్రమంలో పట్టణ పూర్వ అధ్యక్షుడు కేశవ రాఘవేంద్రరావు, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు గానాల కళ్యాణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు,రాష్ట్ర స్వచ్ఛ్ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయిడు, పట్టణ ఉపాధ్యక్షులు కులపాకుల వెంకటరమణ,కొనపాల గణేష్, యంద్ర బుల్లిఅబ్బులు,కుప్పెల సూర్యనారాయణ, టౌన్ జనరల్ సెక్రటరీ మాధవభట్ల కృష్ణమూర్తి,కొప్పిశెట్టి శ్రీను,గొర్రెల శ్రీను,పట్టణ యువమోర్చా అధ్యక్షులు రాయుడు మణికంఠ పాల్గొన్నారు.

## జీకే వీధి నూతన ఎంపీడీవో,నూతన ఎస్ ఐ, ను మర్యాదపూర్వకంగా కలిసినది వైసిపి బృందం



నిజం గూడెం కొత్త వీధి మండలం అల్లూరు జిల్లా సెప్టెంబర్ 18 జీకే వీధి ఎంపీడీఓ బీవీ రమణ బాబు,ఎస్ ఐ సురేష్ గార్లకు మర్యాద పూర్వకంగా కలిసిన జీకే వీధి వైసీపీ బృందం. ఇరువురు అధికారులకు కలిసిన సందర్భంగా పలు ప్రజా సమస్యలు మీద చర్చించడం జరిగింది. అధికారులు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, జీకే వీధి వైస్ ఎంపీపీ లోత దేముడు,దామన పల్లి ఎంపీటీసీ లక్ష్మణ్, రింతాడా పీసా కార్యదర్శి గెమ్మెల కోటి బాబు,తదితరులు కొర్ర భీమరాజు,రింతాడా ఉప సర్పంచ్ మడపాల సోమేశ్ కుమార్,జీకే వీధి మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, జీకే వీధి మండల యూత్ అధ్యక్షులు కొర్ర బాబి,జీకే వీధి %ాు% సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,మండల కార్యదర్శి పాతూను పాల్గొన్నారు.

# దేవి నవరాత్రులకు ముస్తాబవుతున్న ఆరికరేవుల

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 18...నిజం చెపుతాం న్యూస్... బిక్కవోలు మండలం ఆరికరేవుల గ్రామంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈ కడియం వీర వెంకట సత్యనారాయణ దేవీ దంపతులుచే పందిరి రాట ముహూర్త కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 22వ తారీకు నుంచి అక్టోబర్ 4వ తారీఖు వరకు ఉత్సవాలు ప్రతిరోజు కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భవాని భక్తులు పాల్గొన్నారు



# ప్రతి నెల 3వ శుక్రవారం ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**



కాకినాడ, సెప్టెంబర్ 18 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19న కాకినాడ కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 19వ తేదీ శుక్రవారం సాయంత్రం 04 గంటల నుంచి 05 గంటల వరకు కలెక్టరేట్ లోని వివేకానంద హాలులో ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అంశాన్ని గమనించి ఉద్యోగు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# సాగునీటి చెరువుల అభివృద్ధికి చర్యలు..

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.

కాకినాడ, సెప్టెంబర్ 18 (నిజం ప్రతినిధి):జిల్లాలోని సాగునీటి చెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

సాగునీటి చెరువుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మరమ్మత్తులు, ఆధునికీకరణ, నీటి నిల్వల సామర్థ్యం పెంచడం (రిపేర్, రేన్నోవేషన్, రిస్టోరేషన్ – ఆర్.ఆర్.ఆర్) పథకంపై గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఇరిగేషన్, ప్రణాళిక, వ్యవసాయం, బీసీ కార్పొరేషన్, పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. భూగర్భ జలాల శాతాన్ని పెంచడం, ఆయకట్టు స్థిరీకరణ, ఆయకట్టును పెంచడం ద్వారా సమగ్రాభివృద్ధి సాధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగునీటి చెరువుల అభివృద్ధికి చర్యలు చేపట్టాయన్నారు. ఈ పథకం ద్వారా సాగునీటి చెరువులకు మరమ్మత్తులు, ఆధునికీకరణ, నీటి నిల్వల సామర్థ్యం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం అమలలో భాగంగా కాకినాడ జిల్లాలో తొలి దశ కింద 50 సాగు నీటి చెరువులను గుర్తించి, ఈ చెరువులకు సంబంధించిన సమగ్ర వివరాలను




సేకరించేందుకు ఇరిగేషన్, వ్యవసాయం, ప్రణాళిక, సర్వే ఇతర శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి సాగునీటి చెరువుల సమగ్ర వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో సీపీవో పీ. త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, ఎస్ఎస్ఏ ఏపీవో, ఇన్చార్జి పాడా పీడీ పీ.వేణుగోపాలరావు, సర్వే ఏడీ శ్రీనివాసు, ఇరిగేషన్ డీఈలు ఎ.రవికుమార్, సంతోష్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పై వ్యాసరచన పోటీ మహిళా మోర్చా

జడ్చర్ల సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా, గురువారం పట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి అధ్యక్షతన విశ్వ వికాస్ జూనియర్ కళాశాలలో "ఆపరేషన్ సింధూర్" పై వ్యాసరచన పోటీ, "వికసిత్ భారత్" పై డ్రాయింగ్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతాభావం పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం.యువతలో వికసిత్ భారత్ భావనను మలుపుతిప్పేలా సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ కార్యక్రమాలు తోడ్పడ్డాయి.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ మహిళా మోర్చా కమిటీ సభ్యులు అంజలి, కరుణ శ్రీ, బిజెపి పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్ నాథ్ గౌడ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు



మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ గారు, లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సేవా పక్వాడలో భాగంగా రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులు, యువతను చైతన్యపరిచే పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహిళా మోర్చా ప్రకటించింది.

# బచ్చలి మల్లయ్యకు భూమికి అండగా ఉంటాం హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్

**- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు. హ్యూమన్ రైట్స్ కమిషన్ కు వినతి పత్రాన్ని సమర్పించిన టీం సభ్యులు**

తొర్రూరు సెప్టెంబర్ 18(నిజం చెప్పుతాం)హైదరబాద్ సెప్టెంబర్ 18 గురువారం హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బంకి వెంకటయ్యను కలిసి భూ సమస్య గురించి వివరించి సమస్యను పరిష్కరించాలని కోరారు దానితో వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి వారికి భూమికి రక్షణగా ఉంటామని వారికి న్యాయం చేస్తామని మచ్చలి మల్లయ్య సోమయ్య రామచంద్రయ్య



కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, తొర్రూరు డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్. యాకయ్య, రాజేందర్, ప్రశాంతు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీ పోస్టర్స్,రిజిస్టర్స్ ఇనగ్రేషన్

కాకినాడ, సెప్టెంబర్ 18 (నిజం ప్రతినిధి): గురువారం కాకినాడ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో బాలల సంక్షేమ మరియు బాలల పరిరక్షణ కమిటీ పోస్టర్స్, రిజిస్టర్స్ ఇనగ్రేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని పిల్లల స్నేహపూరిత గ్రామంగా తీర్చిదిద్దాలని దానికోసం ప్రతి నెల మొదటి శుక్రవారం, మూడవ శుక్రవారం గ్రామబాలల సంక్షేమ మరియు పరిరక్షణ కమిటీ మీటింగ్స్ ప్రతి గ్రామంలో జరగాలని సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై వేధింపులు లేకుండా ఉండే సమాజంగా కాకినాడ జిల్లాను తయారు చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్



డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి, డి సి పి ఓ సి.హెచ్. వెంకట్రావు, పి ఓ ఐ సి శ్రీనివాస్, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ ఆహారంతో పటిష్ట విద్యను అందించాలి

**-తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కమలాదేవి**

తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 18(నిజం చెప్పుతాం)అంగన్వాడి కేంద్రాలలో బలవర్ధకమైన పోషణ ఆహారంతో పాటు నిర్దిష్టమైన విద్యను అందించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కె.కమలాదేవి అన్నారు. తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర,నెల్లికుదురు మండలాల అంగన్వాడి టీచర్లకు పోషణ్ బి– పడాయి బీ,పోషణ మాసం పేరిట డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో మూడురోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా సిడిపిఓ కె.కమలాదేవి మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదపడుతుందని,చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు.ఐదేళ్ల లోపు పిల్లలందరికీ అంగన్వాడి కేంద్రాలలో మంచి పోషణ సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. చిన్నారుల ఎదుగుదల మహిళల ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలు భరోసాగా




నిలుస్తున్నాయని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరిగే ఈ పోషణ మాసంలో అంగన్వాడీ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య– పోషకాహారంపై చర్చలు, ప్రదర్శనలు, ప్రమాణ స్వీకారాలు నిర్వహించనున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ లు విజయలక్ష్మి,బి.సంకీర్తన, సూపర్వైజర్లు మల్లేశ్వరి, శ్రీదేవి, శోభ, గౌసియా, సునీత, నాగమణి,సమన్వయకర్త నడిగడ్డ అశోక్, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ కూలీలకు పిఎఫ్, ఈ ఎస్ ఐ అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

కాకినాడ, సెప్టెంబర్ 18 (నిజం ప్రతినిధి): కాకినాడ పార్క్ లో పనిచేస్తున్న కూలీల సమస్యలు తెలుసుకునేందుకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ గురువారం ఉదయం కులాయి చెరువు పార్కును సందర్శించారు. ప్రసాద్ ఈ స్ందర్భంగా మాట్లాడుతూ కాకినాడలో కుళాయి చెరువు పార్కు, గాంధీనగర్ పార్కులో కూలీలు పనిచేస్తున్నారని వారికి సుమారు అయిదు నెలలుగా పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ కాంట్రాక్టర్ చెల్లించడం లేదని, పీఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించలేని కారణంగా వారికి వైద్య సదుపాయం అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్క్ కూలీలకు పిఎఫ్ ఈఎస్ఐ శ్రీ లక్ష్మీ గణపతి ఏజెన్సీ కాంట్రాక్టర్ కట్టడం లేదని కాకినాడ కార్పొరేషన్ లో స్పందనలో ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని ఆయన అన్నారు. కార్పొరేషన్ అధికారులు పార్కులను కాంట్రాక్ట్ ఇచ్చామని కాంట్రాక్టర్కు సంబంధమని కాకినాడ కార్పొరేషన్ సంబంధం లేదని కుంటి సాకులు చెబుతూ కాంట్రాక్టర్ కి కొమ్ముకాస్తున్నారని ఆయన అన్నారు.పార్క్ కూలీలకు నెలకు 16,800 వేతనాలు మంజూరు



చేస్తున్నామని కార్పొరేషన్ వారు కాంట్రాక్టర్కు బిల్లు పెట్టి మంజూరు చేస్తున్నారని కానీ వారికి నెలకు 9000 మాత్రమే మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు. పి.ఎఫ్ ఈఎస్ఐ చెల్లించని కాంట్రాక్టర్ పై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్య మొండు వైఖరి విడనాడాలని పార్కు కూలీలకు కాంట్రాక్టర్ నుండి పిఎఫ్ ఈఎస్ఐ కట్టేందుకు అధికారులు చొరవ చూపాలని లేకుంటే ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్క్ వర్కర్స్ కూలీలు పాల్గొన్నారు.

# కొద్దిపాటి వర్షానికి రహదారులు మునిగిపోతున్నాయి

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో కొద్దిపాటి వర్షాలకు సైతం రహదారులు మునిగిపోతున్నాయి.కేవలం ఒక గంట పాటు భారీ వర్షం కురిస్తే చాలు ప్రధాన రహదారి మునిగి పోవాల్సిందే.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన పేరుకు జిల్లా కేంద్రం.చరిత్ర కలిగిన పట్టణం.కానీ మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగా ఉంటున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇందులో వాస్తవం లేకపోలేదు.డ్రైనేజీ సమస్య పట్టి పీడిస్తోంది.దానికారణంగానే వర్షపు నీరు వేగంగా డ్రైనేజీల ద్వారా వెళ్లలేక పోతున్నాయి.ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడం అటుంచితే,పట్టణానికి ప్రధాన కూడలి అయిన కోనేరు సెంటర్ పరిస్థితి మరీ దారుణం.నిత్యం వేలమంది తిరిగే ప్రజలు,వందలు సంఖ్యలో రాకపోకలు సాగించే వాహనాలు అంత రద్దీగా ఉండే ప్రాంతం కోనేరు



సెంటర్.వర్షం పడితే చాలు ప్రయాణించడానికి ప్రజలు,వాహన దారులు అవస్థలు పడుతున్నారు.సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటమే అందుకు కారణం.దశాబ్దాల తరబడి ఇటువంటి ఇబ్బందిని ప్రజలు ఎదుర్కొంటున్నారు.కానీ నగర పాలక సంస్థ అధికారులు మాత్రం సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దూరదృష్టి లోపించిన కారణంగానే ఇటువంటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు.దీని పరిష్కారానికి అధికారులు సరైన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# డీఎస్పీ కృష్ణ కిషోర్ పై తెలంగాణా మానవ హక్కుల కమిషన్ లో పిర్యాదు

**- డీఎస్పీ నుండి మాకు మా కుటుంబాలకు ప్రాణహాని ఉందని విద్యార్థి నాయకలు ఆందోళన వ్యక్తం చేశారు**

తొర్రూరు సెప్టెంబర్ 18(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా లో 15 సంవత్సరాలుగా దళిత విద్యార్థి సంఘల నాయకులుగా పనిచేసిన మాపై కావాలని తొర్రూర్ డిఎస్ పి అక్రమ కేసులు నమోదు చేశారని పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. మాపై అక్రమంగా కేసులు పెపెట్టడమే కాకా పోలీస్ స్టేషన్లో మాదిగ మాల లంజా కొడుకుల్లారా మీకెందుకురా ఉద్యమాలు అని బూటు కాలుతో తన్ని ఘోరంగా తిడుతూ కొట్టుతూ మా జాతిని అవమానించిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ పై చర్య తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ ను కలిసి డిఎస్పి పై ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత జాతిని దళితులను అవమానించిన డీఎస్పీ కృష్ణ కిషోర్ తీరుపై దళిత సంఘాలు స్పందించాలని కోరారు. డిఎస్పి పైచర్యలు తీసుకొనే వరకు న్యాయపోరాటం చేస్తామని వారు తెలిపారు.




అదేవిధంగా తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ తీరుమూలంగా మాకు మాకుటుంబాలకు ప్రాణహాని ఉందని వారు పేర్కొన్నారు. కావున ఈ అంశంపై తెలంగాణ రాష్ట్ర డిజిపి స్పందించాలని కోరారు.

# బొగ్గు పెన్షనర్లకు సెప్టెంబర్ పెన్షన్ ముందస్తుగా చెల్లించాలి..

రామగుండం సెప్టెంబర్ 18, (నిజం న్యూస్) దేశంలో దేవి నవరాత్రుల పండుగ,తెలంగాణలో బతుకమ్మ పండుగలు ఘనంగా జరుపుకోవడం ఒక సంప్రదాయం.ఈ పండుగ సెలవులు 28 సెప్టెంబర్ 2025 నుంచి 2 అక్టోబర్ 2025 వరకు ఉన్నాయి.ఇందులో దుర్గా పూజ , 4వ శనివారం,ఆదివారం,గాంధీ జయంతి రోజులలో బ్యాంకులకు వరసగా ఎనిమిది సెలవులుగా నిర్ణయించారు. 3 అక్టోబర్,4 అక్టోబర్ తేదీలలో మాత్రమే బ్యాంకులు తెరచి ఉంటాయి.ఈ సెలవుల దృష్ట్యా పెన్షనర్లు పండుగ రోజులలో..వారి అవసరాలు తీర్చుకోవడానికి,పండుగ సంబరాలు



జరుపుకుంటారు.కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారుల సౌలభ్యం ప్రకారం సెలవులకన్నా ముందే బ్యాంకులలో పెన్షన్ జమ చేయడం వలన ఐదు లక్షల బొగ్గు పెన్షన్దారుల కుటుంబాలలో పండుగ వాతావరణం కల్పించాలని కోల్ ఇండియా,సింగరేణి విశ్రాంత ఉద్యోగులు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులను వేడుకుంటున్నారు.

ఆళవందార్ వేణు మాధవ్
ఉప ప్రధాన కార్యదర్శి
సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్
హైదరాబాద్.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం...





రామగుండం సెప్టెంబర్ 18,( నిజం న్యూస్) ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల,రూ.ఆరోగ్యశ్రీ తో పాటు, ఎల్ ఓ సి ఇస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు. బసంత్ నగర్ లో.. మెగా వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి,ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులు మరియు మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్. పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని వర్కర్స్ క్లబ్ ఆవరణలో..మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన,మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మరియు మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ ప్రారంభించారు.
అలాగే సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన పరిశీలించారు.అదేవిధంగా పరిసర గ్రామాల ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మని పేర్కొన్నారు.అధిక శాతం కార్మిక కుటుంబాలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంతే కాకుండా..వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్య సేవల కోసం అవసరమైతే హైదరాబాద్ ఆస్పత్రికి పంపిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు మనకు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు.ఆరోగ్య విషయంలో..ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.
ఈ వైద్యశిబిరంలో వైద్యులు క్యాస శ్రీనివాస్,లక్ష్మీ వాణి, నాగిరెడ్డి,అనీష్ పబ్బా, రాజశేఖర రెడ్డి, నాగరాజు,రాజీవ్,గోపి కాంత్ తదితరులతో పాటు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీ నాయకులపై గద్వాల ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

జడ్చర్ల సెప్టెంబర్ 18, (నిజం చెపుతాం) బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ను అనుచిత వ్యాఖ్యలతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దుర్భాషలాడటం తగదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ వేదిక మీద గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఉండటం వేదిక కింద గ్రంధాలయ చైర్మన్ గా ఉండటం తాను అవమానానికి గురయ్యానని భావించి కలెక్టర్ దగ్గర శ్రీనివాసులు మాట్లాడుతుండగా పక్కనే ఉన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జోక్యం చేసుకొని మీ నియోజకవర్గ నాయకుల పెత్తనం ఎక్కువగా ఉంది మీరు ఇలాగే ఉండాలని చూస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉంటాయని భయపెట్టే విధంగా మాటలు మాట్లాడడం బట్టి చూస్తే బీసీ నాయకులను అణగదొక్కే విధంగా పక్కన కూర్చోబెట్టుకోవడానికి కూడా ఇబ్బందిగా భావిస్తున్నట్లు ఉ




ండటం బీసీ సమాజం మొత్తం గమనిస్తుందని అన్నారు..
బీసీల నియోజకవర్గమైన గద్వాలలో ఆ ఓట్లతో గెలిచిన మీరు బీసీల పట్ల అనుచిత వ్యాఖ్యలతో అహంకారంతో ముందుకు వెళ్తే బీసీలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, అన్ని పార్టీలలో ఉన్న బీసీలు ఈరోజు రాజకీయ చైతన్యంతో ముందుకు వెళ్తున్నారు కాబట్టి భవిష్యత్తులో బీసీ ల పట్ల మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే పరిస్థితిలో బీసీ సమాజం లేదని శ్రీనివాస్ సాగర్ అన్నారు..

# స్వచ్ఛ భారత్ కార్యక్రమం

జడ్చర్ల సెప్టెంబర్ 18, (నిజం చెపుతాం)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు,"సేవాపఖ్వాడ్"కార్యక్రమంభాగంగా 18 సెప్టెంబర్ 2025న తెలంగాణ రాష్ట్రం, జడ్చర్ల నియోజకవర్గం, నసర్లాబాద్. బూతు అధ్యక్షుడు గణపతి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.0ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు యాట రామకృష్ణ , మాజీ అధ్యక్షులు రమేష్ జీ , మండల ఉపాధ్యక్షుడు మహేష్ ముదిరాజ్ , జె.ఎస్. మల్లేష్ యాదవ్, మహేందర్ నాయక్, మోహన్ నాయక్, శివకుమార్ యాదవ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.గ్రామంలోని రహదారులు, శివాలయం టెంపుల్ ఆధ్వర్యంలో జరిగినది. బస్టాండ్ మరియు ఇతర సామూహిక ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రజలలో శుభ్రత పట్ల అవగాహన పెంపొందించేందుకు వాలంటీర్లు స్వచ్ఛతపై



సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు శుభ్రత ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించడమే కాక, గ్రామాన్ని పరిశుభ్రమైన వాతావరణంగా తీర్చిదిద్దే దిశగా ఒక గొప్ప అడుగు వేసినట్లయింది.

# పెద్దపల్లి జిల్లా డి జే ఎఫ్ కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మానం



రామగుండం సెప్టెంబర్ 18, (నిజం న్యూస్) ఇటీవల జరిగిన జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నిక అనంతరం,గురువారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో..ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజుకి,ప్రధాన కార్యదర్శి కన్నూరి జేష్ కి,కోశాధికారి పెయ్యాల రమేష్ కి అలాగే ఇతర సభ్యులకు వారికి గౌరవిస్తూ..ఆత్మీయ సన్మానం.సన్మానం అనంతరం నాయొక్క (డాక్టర్ నాగండ్ల రవి కుమార్) సేవలను గుర్తిస్తూ..జిల్లా జాయింట్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నుకుని,నన్ను సైతం సభ్యులందరూ.. సత్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. సభ్యులందరికీ కృతజ్ఞతలు.

# జాతీయ సేవ రత్న అవార్డు 2025

## - డా. వనం బాలరాజుకు అరుదైన గౌరవం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 18(నిజం న్యూస్)మదర్ థెరిస్సా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా సమాజానికి విశేషమైన సేవలందిస్తున్న ఎన్జీఓలకు జాతీయ సేవ రత్న అవార్డు ప్రదానం చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో 2025 సంవత్సరానికి గాను దేశంలోని పలు రాష్ట్రాల నుండి ఎన్నుకోబడిన విశిష్ట సేవా సంస్థలకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందజేయబడింది.గత 32 సంవత్సరాలుగా అహర్నిశలూ సమాజానికి, ముఖ్యంగా పేదవర్గాల అభ్యున్నతికి, నిరుపేదలకు వైద్య సహాయం, విద్యా సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలలో తన సేవలను అంకితం చేసిన ఇండియన్ సోషల్ సర్వీస్ ఎన్జీఓ అధ్యక్షులు డా. వనం బాలరాజు గారు ఈ జాతీయ స్థాయి గౌరవాన్ని అందుకోవడం వరంగల్ జిల్లాకే గర్వకారణమైంది.అవార్డు స్వీకరించిన అనంతరం డా. వనం బాలరాజు గారు మాట్లాడుతూ, "ఈ గుర్తింపు వ్యక్తిగతంగా నాకు మాత్రమే కాకుండా మా సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్కరి కృషికి దక్కిన గౌరవం. మదర్ థెరిస్సా సోషల్ సర్వీస్ వారికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను




విస్తరించడానికి కట్టుబడి ఉంటాను" అని పేర్కొన్నారు.మదర్ థెరిస్సా పేరు మీద ప్రదానం చేయబడుతున్న ఈ జాతీయ సేవ రత్న అవార్డు డా. వనం బాలరాజు గారికి లభించడం వల్ల సమాజ సేవలో ఆయన చేసిన నిరంతర కృషి మరోసారి వెలుగులోకి వచ్చింది. స్థానికంగా పలువురు సామాజిక నాయకులు, సేవా సంస్థలు, విద్యావేత్తలు ఆయనకు అభినందనలు తెలుపుతూ సత్కరించారు.

# త్వరలో సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు..

రామగుండం సెప్టెంబర్ 18, (నిజం న్యూస్)ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి,ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి పదోన్నతులకు ఖాళీలతో నిమిత్తం లేకుండా ఈ ఒక్కసారి ప్రమోషన్లు. సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశంపై ఉత్తర్వులు జారీ.సింగరేణి భవన్,సెప్టెంబర్ 18.2025
ఓపెన్ కాస్ట్ గనుల్లో.. పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి కి మరియు ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివలన సింగరేణి వ్యాప్తంగా సుమారు.. 150 మంది ఆపరేటర్లు ఈ ప్రమోషన్లు పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి ప్రమోషన్ ఇవ్వడానికి అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా,ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించారు.ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు,గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు.ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి మరియు 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు.గతంలో ఈపీ ఆపరేటర్లు,ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి కి ఖాళీలను బట్టి ప్రమోషన్ లను కల్పిస్తుండేవారు. అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ-



సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు. ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీ వారు ఈ అంశంపై చర్చించి,ఒక నివేదికను సమర్పించారు.ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వటానికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి 2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన,ఈపీ ఆపరేటర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి ప్రమోషన్ ఇవ్వనున్నారు.ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి గా పదోన్నతి కల్పించనున్నారు. అయితే వీరు ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించవలసి ఉంటుంది.ఈ నిర్ణయం వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

# సింగరేణి గ్లోబల్ విస్తరణ ప్రాజెక్టులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం

రామగుండం సెప్టెంబర్ 18,( నిజం న్యూస్)ముంబయిలో ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి తో..సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ భేటీసింగరేణి విస్తరణ ప్రాజెక్టులకు,తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వాలని కోరిన సీఎండీ ఎన్.బలరామ్సింగరేణి అభివృద్ధి ప్రాజెక్టుల్లో.. పాలుపంచుకుంటామన్న ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి దశాబ్దాలుగా సింగరేణికి లీడ్ బ్యాంక్ గా వ్యవహరిస్తున్న ఎస్బీఐ సింగరేణి భవన్,సెప్టెంబరు 18,2025 సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసింది.సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గురువారం ముంబయి లో..స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ప్రధాన కార్యాలయంలో..ఆ సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్,సీ.జీ.ఎం శైలేష్, ఉన్నితన్ లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. "సింగరేణి సంస్థ త్వరలోనే,దేశ విదేశాల్లో కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించబోతోంది. ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం,రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించింది.దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా..అధ్యయనం జరుపుతోంది.కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ, దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించింది.అలాగే పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు,5 వేల మెగావాట్ల సోలార్,థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోంది"అని,సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. ఈ నేపథ్యంలో.. సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో..చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న




విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా,తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బీఐ సంస్థ సింగరేణి తో మంచి అనుబంధం కలిగి ఉందన్నారు.ఎస్బీఐతో దశాబ్దాల బంధంసింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే,పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75 శాతం కార్మికులకు,ఎస్బీఐలో నే ఖాతాలు ఉన్నాయి.అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బీఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేయడం కూడా జరిగింది.ఈ నేపథ్యంలోనే, భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ.. భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ..సీఎండీ ఎన్.బలరామ్ ఎస్బీఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

# బీసీ సంక్షేమ సంఘం నూతన జిల్లా యూత్, దుగ్గొండి మండల కమిటీల నియామకం

**- రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 18(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావిలోని జి ఆర్ బి కన్వెన్షన్ హాలులో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆదేశాల మేరకు మండల ఇంచార్జ్ కడారి సురేష్ యాదవ్ ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు హాజరై నూతన జిల్లా యువజన మరియు దుగ్గొండి మండల కమిటీ, యూత్ కమిటీలను ఎన్నుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శిగా కానుగుల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, దుగ్గొండి మండల అధ్యక్షునిగా పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షులుగా చొప్పరి భాస్కర్ ముదిరాజ్, కొత్తపల్లి శివ, కార్యదర్శిగా మోకిడే శ్రీకాంత్, దుగ్గొండి మండల యూత్ కమిటీ అధ్యక్షునిగా బోళ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బండారి ఉదయ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగం శివాజీ, మోకిడే దేవరాజు, ల్యాగల ప్రవీణ్ సింగరబోయిన నవీన్, ఇజ్జగిరి నరేష్, యార నర్సింహ, పెంతల రమేష్, పొన్నం రాజు లు పాల్గొన్నారు.

# యువ మోర్చా అధ్యక్షునీగా కొండ గణపతి గుప్తా

జడ్చర్ల సెప్టెంబర్ 18, (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ జడ్చర్ల రూరల్ మండల అధ్యక్షులు యట రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్ల మండల యువమోర్చా అధ్యక్షులుగా కొండ గణపతి గుప్తాని యువ మోర్చా అధ్యక్షునిగా నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు రమేష్ జి మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి చక్కని మల్లేష్ మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ మండల గిరిజన మోర్చా అధ్యక్షులు మోహన్ నాయక్ మండల కార్యదర్శి శివకుమార్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు




# మహబూబాబాద్ పట్టణంలో మెగా జాబ్ మేళా



మహబూబాబాద్, సెప్టెంబర్.18, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తేదీ: 20 సెప్టెంబర్ 2025 (శనివారం)రోజున జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సహకారంతో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఈ జాబ్ మేళాలో 10 ప్రముఖ కంపెనీలు పాల్గొని, దాదాపు 500 ఖాళీలకు నేరుగా ఇంటర్వ్యూ నిర్వహించి, యోగ్యులైన అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఉదయం 9:30 గంటల నుండి పట్టణంలోని ఆర్.టి.సి బస్ స్టాండ్ సమీపంలో కేసముద్రం రోడ్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యందు నిర్వహించబడుతుందని ఇందుకు %టూజ%, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, గ్రాడ్యుయేట్, బి.టెక్, యం.టెక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళా లో పాల్గొనవచ్చని ఈ జాబ్ మేళాలో ఆక్సిస్ బ్యాంక్, హిమాలయా వెల్నెస్, టెలిపర్ఫార్మెన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎచ్ ఆర్ ఎచ్,ఎంపవర్ సర్వీసెస్, వీలీడ్ స్టాఫింగ్, ముత్తూత్ మైక్రోఫిన్, 24/7 జాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలలో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు పోస్టుకు తగిన మంచి జీతభత్యాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ రెజ్యూం తో పాటు, విద్యా ధృవపత్రాలు (జిరాక్స్), ఐడి ప్రూఫ్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మునుపటి ఉద్యోగ రికార్డులు (ఉన్నట్లయితే) తో ఈ జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు మరిన్ని వివరాలకు మహబూబాబాద్ జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా అధికారి తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్, సెప్టెంబర్.18, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని బాలుర, బాలికల వసతి గృహాలను ,విద్యార్థులకు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను, చుట్టూ పరిసరాలు పరిశీలించారు. చుట్టుప్రక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, త్రాగు నీరు, తదితర వాటిని తనిఖీ చేసారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థుల్లో పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై పట్టు సాదించేలా కంప్యూటర్ విద్యనూ బోదించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై కలెక్టర్ అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, మెరుగైన విద్యాప్రమాణాలు అందించేందుకు తీసు కుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని అందుకోసం పాఠశాల ప్రాంగణంలో అనువైన స్థలాలను గుర్తించి చదును చేసి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు శ్రమించాలన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవమని, విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని అన్నారు ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట సీరోల్ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ పున్నంచందర్, ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ సంతోష్ సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారి, ఆర్.ఐ లు సుమతి, శ్రావణి, గ్రామ పాలన అధికారి వీరస్వామి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# గొర్రెల మేకల సంత ప్రారంభం

జడ్చర్ల సెప్టెంబర్ 18, (నిజం చెపుతాం) జడ్చర్ల పురపాలక సంఘ కార్యాలయం పక్కన గొర్రెల/ మేకల సంత ప్రతి శనివారంనాడు జరుపబడును కావున ఈ శనివారం ఉదయం తేది:20.09.2025 నుండి ప్రారంభించబోతున్నాము.. కావున అమ్మకము దారులు, కొనుగోలు దారులు, అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సంతను విజయవంతం చేసి పురపాలక సంఘం అభివృద్ధి లో పాలు పంచుకొనగలరు అని కమిషనర్ తెలియజేశారు



# బురద గుంతల మయమైన రైల్వే గేట్ రోడ్





**- బురద గుంతల మయమైన రైల్వే గేట్ మెటల్ రోడ్డుపై సిసి రోడ్డును నిర్మించాలని తాత్కాలికంగా ప్రత్యామ్నాయంగా బిటి తారు రోడ్డును నిర్మిచాలని సిపిఐ నిరసన**

**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 18(నిజం న్యూస్)మహబూబాద్ జిల్లా కేంద్రంలోని నూతన మూడు రైల్వే లైన్ వేసినందున ఆ ప్రాంతంలో ఉన్నటువంటి రైల్వే స్థలం చుట్టూ రైల్వే అధికారులు స్వాధీనం చేసుకోగా పక్కనే ఉన్న అడ్వకేట్స్ కాలనీ ప్రధాన రోడ్డు గేట్ కు వెళ్లే ప్రధాన రోడ్డు రహదారిపై గుంతల మయమై ఉన్నందున వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని మరియు తాత్కాలికంగా సీసీ రోడ్డు నిర్మించే వరకు రైల్వే బీటి తారు రోడ్డును తెరిపించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు 15 కాలనీల ప్రజలు ఈ ఏరియా గుండా నడుస్తా ఉంటారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు కొత్త బజారు నుంచి పాత బజార్ కు వెళ్లాలన్న ఈ గేట్ నుండే వెళ్లాల్సి వస్తున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ముఖ్యంగా థర్డ్ రైల్వే లైన్లు పూర్తయినయి కావున రైల్వే కి సంబంధించిన ప్రధాన తారు రోడ్డును తక్షణమే ప్రత్యామ్నాయంగా తెరవాలని అన్నారు మున్సిపాలిటీ జిల్లా అధికారులు స్పందించి వెంటనే గుంతల మయంగా ఉన్న ఈ రోడ్డును సిమెంటు రోడ్డు వేయాలి అన్నారు ఎమ్మెల్యే మరియు ఎంపీ గారు చొరవ తీసుకొని నిధులు కేటాయించి సిసి రోడ్డు వెంటనే మంజూరు చేయాలని అన్నారు రైల్వే అధికారులు గుంతల మయంగా ఉన్న రోడ్డు ఉన్నందున వారు ప్రత్యామ్నాయంగా ఉన్న ఈ తారు రోడ్డును వెంటనే తెలిసి ప్రజలను ఆదుకోవాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా అబూత్ అశోక్ మంద శంకర్ శ్రీనాథ్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ గడ్డం స్వరూప సిద్ధార్థ ఎర్రోజు పద్మ బేతమల శారద మెతుకు కుమార్ కూరాకుల పాల్ మధుకర్ కవిత తండ మాధవి తండ వినోద షంషీర్ , బొమ్మిన లాలు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

**- పెద్దకుంటపల్లిలో జరిగిన తీజ్ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 18: లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి(11వ వార్డు)లో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, పెళ్లికాని యువతులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం డీజే పాటలకు యువతులతో కలిసి ఎమ్మెల్యే స్టెప్పులేసి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...ఈ తీజ్ పండుగలో పెళ్లికాని యువతులు ఆట పాటలతో ఆనందంగా పాల్గొనడం మన ఆచారాలు, విలువలను భావితరాలకు తీసుకువెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లంబాడీ కులస్తుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, లంబాడీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. తీజ్ వంటి పండుగలు సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

# ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి



కొత్తగూడెం మండల రిపోర్టర్ సెప్టెంబర్ 18 నిజం న్యూస్ కొత్తగూడ: ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి గారు మండల వ్యాప్తంగా ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, విద్యా%-%ఆరోగ్య సదుపాయాల బలోపేతం, ఉపాధి అవకాశాల కల్పనలో నిరంతరం కృషి చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారు.ఆదివాసీ యువతకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించడం, రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాలలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని స్థానిక ప్రజలు తెలిపారు.ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని అధ్యక్షుడు ఈసం రామస్వామి గారు పేర్కొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు సన్మానం

జడ్చర్ల సెప్టెంబర్ 18, (నిజం చెపుతాం) భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమాల భాగంగా, భారతీయ జనతా పార్టీ %-% జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో ఇవాళ ఒక ప్రత్యేకకార్యక్రమంనిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ నినాదంతో మునిసిపల్ కార్మికుల సేవలను గుర్తించి వారికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ బి. శాంతికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు శాలువా కప్పి, మిట్టాయి పంచిపెట్టారు. "స్వచ్ఛతలో భాగస్వాములైన కార్మికుల సేవలు అమూల్యమైనవి" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీ సామల నాగరాజు ఆధ్వర్యంలో జీపీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.కార్యక్రమంలో ప్రముఖ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతాప్ రెడ్డి, మధు, శ్రీనివాస్ గౌడ్, కౌరంపేట్ కిట్టు, నడిమింటి శ్రీనివాస్, రాజు, అవినాష్, సామ్య నాయక్, నవీన్, శివ, రాకీ, చెన్నకేశవులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మునిసిపల్ కార్మికుల కృషికి గౌరవం తెలియజేసి, సమాజంలో వారికీ గౌరవ స్థానం కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు.



# భూపాలపల్లి పట్టణాన్ని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలి.

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 18:భూపాలపల్లి జిల్లా మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ దసరా పండుగల ఏర్పాట్లు, పారిశుధ్య కార్యక్రమాలు, ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలను జిపిఎస్ ట్రాక్టర్ ద్వారా పర్యవేక్షణ, సిబ్బంది సమయపాలన, ఖాళీ ఇంటి స్థలాలు పరిశుభ్రంగా ఉంచడం, వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ, ప్రధాన రహదారి డివైడర్ లో మొక్కలు సంరక్షణ, వ్యర్థాలు నుండి వర్మీ తయారు, చిన్నారుల పార్కు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పక ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని వార్డు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. వార్డు అధికారులు నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ సైక్లింగ్ వస్తువులు విక్రయాలు, తడి చెత్తను వర్మీ తయారు చేసి మొక్కలకు వినియోగించడం, విక్రయాలు ద్వారా ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డివైడర్ లో నాటిన మొక్కలు వంగిపోకుండా సపోర్ట్ గా కర్రలు పెట్టాలని అన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని, పంపిణీ వివరాలు రిజిస్టర్ లో నమోదులు చేయాలని తెలిపారు.





# కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు ధైర్యం ఉన్నవాళ్లే తీస్తారు

తిరువీర్, టీనా శ్రావ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను 7 పీఎం ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సందీప్ అగరం, అస్మితారెడ్డి బాసిని నిర్మిస్తున్నారు. నవంబర్ 7న సినిమా విడుదల కానున్న ఈ మూవీ టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ శేఖర్ కమ్ముల లాంచ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ నిర్వహించిన కార్యక్రమంలో శేఖర్ కమ్ముల మాట్లాడుతూ "ఈ ఈవెంట్‌కు పిలచినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అనిపించింది. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు నిర్మించడానికి ధైర్యం, పాషన్ ఉండాలి. బ్యాక్‌డ్రాప్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది" అన్నారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ "మార్కెట్ లెక్కల గురించి ఆలోచించకుండా సందీప్, రంజిత్ ధైర్యంగా ముందుకొచ్చారు. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ రిస్క్ చేస్తున్నప్పుడు మంచి కథను ప్రోత్సహించడానికి నేనేం చేయగలను ఆలోచించాను.. రెమ్యూనరేషన్ తీసుకోకుండా సినిమాలో భాగమయ్యాను. ఇది నా నమ్మకాన్ని నిలబెడితే భవిష్యత్తులో ఇలాంటి కొన్ని సినిమాలు చేస్తాను" అని చెప్పారు. 'టీజర్ శాంపిల్ మాత్రమే. రెండు గంటలు ప్రతి సీన్, డైలాగ్ బాంబ్‌లా పేలిపోతాయ'ని హీరోయిన్ టీనా శ్రావ్య తెలిపింది. డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ "మసూద' హిట్ట్ అయిన తర్వాత తీరువీర్‌కు చాలా మంది కథలు చెప్పారు. కానీ వారందరిని కాదని డెబ్యూ డైరెక్టర్ అయినా నన్ను నమ్మాడు. అది జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను" అని తెలిపారు. నిర్మాత సందీప్ మాట్లాడుతూ "అనుకున్న బడ్జెట్ కంటే ఐదింతలు పెరిగింది. కథపై నమ్మకంతో ఎక్కడా రాజీపడకుండా సినిమా చేశాం" అని తెలిపారు. 'ఈ సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను నవ్విస్తుంద'ని మరో నిర్మాత అశ్వితరెడ్డి చెప్పారు. నటులు రోహన్, నరేంద్ర రవి, ఎడిటర్ నరేశ్, మ్యూజిక్ డైరెక్టర్ సురేశ్ బొబ్బిలి, మిగతా చిత్రబృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కణ్మని పాత్రకు నా మనసులో ప్రత్యేక స్థానముంటుంది

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఓజీ'. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాశ్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉంది. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా విశేషాలను కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ పాత్రికేయులతో పంచుకుంది. ఓజీతో దాదాపు రెండున్నరేళ్ల ప్రయాణం నాది. ఈ ప్రయాణాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. పవన్ కళ్యాణ్ తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఓజీ సినిమాలో కణ్మని పాత్ర చేయడం మరింత అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రల్లో కణ్మని నాకు చాలా ఇష్టమైన పాత్ర. ఈ పాత్రకి నా మనసులో ఎప్పటికీ ప్రత్యేక స్థానముంటుంది. పవన్ కళ్యాణ్ తో పని చేయడం అనేది ప్రతిరోజూ అదృష్టమే. ఆయన నుంచి ఎన్నో నేర్చుకున్నాను. పవన్ కళ్యాణ్ జెంటిల్ మేన్. అందరినీ సమానంగా చూస్తారు. ఆన్ స్క్రీన్ లో మరియు ఆఫ్ స్క్రీన్ లో ఆయన రియల్ హీరో. మూవీ అనౌన్స్ మెంట్ అయిన తర్వాత డైరెక్టర్ నాకు ఈ కథ వినిపించారు. కథ నాకు చాలా నచ్చింది. వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించాను. నేను పోషించిన కణ్మని పాత్ర చాలా నచ్చింది. పైగా, పవన్ కళ్యాణ్ సినిమా. సుజీత్ డైరెక్టర్, డీవీవీ ఎంటర్టైన్మెంట్ నిర్మాణం. ఇంతకంటే ఏం కావాలి ఈ సినిమా ఒప్పుకోవడానికి.



# వెండితెరపైకి నరేంద్ర మోదీ జీవితం

పలు రంగాల ప్రముఖుల జీవిత విశేషాలతో ఇప్పటికే ఎన్నో చిత్రాలు రూపొందాయి. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ కూడా తెరకెక్కించనున్నారు. 'మా వందే' టైటిల్‌తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. దర్శకుడు క్రాంతికుమార్ సీహెచ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బుధవారం మోదీ పుట్టినరోజు సంద ర్భంగా మేకర్స్ ఈ సినిమాను ప్రకటించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వీర్‌రెడ్డి ఎం మాట్లాడుతూ.. "అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్న సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్‌తో రూపొందే ఈ చిత్రాన్ని పాన్‌ఇండియా భాషలతోపాటు ఇంగ్లీష్‌లోనూ నిర్మిస్తున్నాం. ప్రపంచనాయకుడిగా మోదీ ఎదగడం వెనక ఆయన మాతృమూర్తి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోదీకి ఉన్న అనుబంధం ఈ చిత్రంలో భావోద్వేగాలను పంచనుంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్ప బలం గొప్పదనే సందేశం ఈ కథలో కీలకాంశం" అని తెలిపారు.

# ఓజీ టికెట్ ధరల పెంపు

పవన్‌కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్, అర్జున్ దాస్, ప్రకాశ్‌రాజ్, శ్రియారెడ్డి ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, మరోవైపు మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. తాజాగా సెన్సార్ కూడా పూర్తి చేసుకున్న ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్టు సమాచారం. ఇప్పటికే విడుదవలైన గ్లింప్స్, పాటలతోనే సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. అభిమానులైతే ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 25న విడుదల కానున్న ఈ సినిమాకు ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరలు భారీగా పెంచారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేశారు. ఈ మూవీ బెనిఫిట్ షోను 24న అర్ధరాత్రి ఒంటిగంటకు రూ.1000 టికెట్ రేట్‌తో అనుమతి ఇచ్చారు. మొదటి రోజు ఐదు షోలకు అనుమతి కూడా లభించింది.



# బ్యాండ్ మేళంతో వస్తున్న కోర్ట్ జంట

'కోర్ట్' చిత్రంలో హర్ష్ రోషన్, శ్రీదేవీ అపల్లా అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. మరోసారి ఈ ఇద్దరూ ఓ అందమైన ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నారు. ఈ కాంబోను బ్లాక్‌బస్టర్ రచయిత కోన వెంకట్ తెరపైకి తీసుకువస్తున్నారు. ఈ చిత్రాన్ని కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య నిర్మిస్తుండగా.. శివరాజు ప్రణవ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మ్యాంగో మాస్ మీడియా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని సంగీతం, ప్రేమ, భావోద్వేగాలు, మనోహరమైన కథతో సతీశ్ జవ్వాజీ తెరకెక్కిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్టును మేకర్స్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు టైటిల్ గ్లింప్స్ విడుద చేశారు. ఈ చిత్రానికి 'బ్యాండ్ మేళం' అని టైటిల్‌ను పెట్టారు. 'ఎవ్రీ బీట్ హ్యాజ్  యాన్ ఎమోషన్' అనేది ఉప శీర్షిక. ఫస్ట్ బీట్ పేరుతో రిలీజ్ చేసిన ఈ టైటిల్ గ్లింప్స్.. తెలంగాణ యాసలో విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఓ జానపద గీతంతో ప్రారంభమైంది. నాయకానాయికలు యాదగిరి, రాజమ్మ మధ్య తెలంగాణ యాసలో జరిగే సంభాషణ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. సీనియర్ నటుడు సాయికుమార్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్‌బీ గీత సాహిత్యం: చంద్రబోస్‌బీ డీవోపీ: సతీశ్ ముత్యాలబీ ఆర్ట్: శ్రీనివాస్ నార్నిబీ స్క్రీన్ ప్లే, ఎడిటింగ్: శివ ముప్పరాజుబీ నిర్మాతలు: కావ్య, శ్రావ్యబీ రచన, దర్శకత్వం: సతీశ్ జవ్వాజీ.

